



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 102 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ ఆదివారం 22 డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-


## కువైట్ మినీ ఇండియా

### భారత ప్రధాని నరేంద్ర మోడీ అరబిక్‌లోకి రామాయణం, మహా భారతం



**కువైట్ :** రెండు రోజుల పర్యటన నిమిత్తం కువైట్ వెళ్లిన భారత ప్రధాని నరేంద్ర మోడీకి ఘన స్వాగతం లభించింది. ముఖ్యంగా అక్కడి ప్రవాస భారతీయులు ఎంతో అప్యాయంగా ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రవాస భారతీయులతో నిర్వహించిన 'హలా మోడీ' కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొని

మిగతా 2లో..

## కేజ్రీవాల్‌ను వెంటాడుతున్న మద్యం కేసు



**న్యూఢిల్లీ, న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్** వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొనబోతోంది ఢిల్లీ. ఫిబ్రవరి రెండో వారంలో పోలింగ్ జరిగే అవకాశం ఉంది. ఇంకొద్ది రోజుల్లో దీనికి సంబంధించిన షెడ్యూల్ వెలువడనుంది. షెడ్యూల్ రూపకల్పనపై కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు కసరత్తు సాగిస్తోన్నారు. మొత్తం 70 నియోజకవర్గాలు ఉన్నాయి ఢిల్లీ అసెంబ్లీలో. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కావాల్సిన మేజిక్ ఫిగర్.. 36. 2013లో దేశ రాజధానిలో జెండా పాతింది ఆమ్ ఆద్మీ పార్టీ. ఇప్పటివరకూ చెక్కు

## బీఆర్ఎస్ పాపాలు కడుగుతున్నాం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** బీఆర్ ఎస్ పదేళ్ల పాలనలో లెక్కకు మించిన తప్పులు చేసిందని శిశుపాలుడి పాపాలు పండి 2023లో ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆ పాపాలను ఇప్పుడు తాము కడుగుతున్నట్టు తెలిపారు. రైతులకు ఎవరూ చేయని విధంగా తాము మేలు చేస్తున్నామన్నారు. తాజాగా శనివారం తెలంగాణ అసెంబ్లీలో రైతు భరోసాపై చర్చ సాగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. బీఆర్ ఎస్ సర్కారుపై నిప్పులు చెరిగారు. రైతు బంధు పేరుతో అన్నదాతలను

మిగతా 2లో..

## ధ్యానంతో మనసుకు ప్రశాంతత



3

## పవన్ కీ రోల్

### మోదీ రూల్‌లో గేమ్ ఛేంజర్..!!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

మరో వారంలో 2024 సంవత్సరం ముగియనుంది. కానీ, 2024 కేంద్రంలో మోదీ మూడో సారి ప్రధాని అయ్యారు. అందులో ఏపీ కీలక భూమిక పోషించింది. ఎన్డీ ఏకు ఏపీ నుంచి 21 లోక్ సభ స్థానాలు

మిగతా 2లో..

## మోడీ, ఈడీలకే కాదు

### ఎన్ని కేసులు పెట్టినా తగ్గేది లేదన్న కేటీఆర్



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :**

తాను ఏ కేసులకూ భయపడేది లేదని తేల్చి చెప్పారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. శనివారం శాసనసభ సమావేశాల అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ మాట్లాడారు. అసెంబ్లీ చరిత్రలో ఎప్పుడు చెప్పని విధంగా అబద్ధాలు

మిగతా 2లో..

## త్వరలో మగవారికి డ్వాక్రా సంఘాలు

### పురుషులకు శుభవార్త చెప్పిన చంద్రబాబు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** టిడిపి హయాంలో మహిళలను గ్రూపులుగా చేసి డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి వారిలో పొదుపు నేర్పించి మహిళా సాధికారత కోసం చంద్రబాబు సర్కార్ కృషి చేసిన విషయం తెలిసిందే. ఇక తాజాగా మరోమారు పురుషుల పైన కూడా ఈ ఫార్ములాను వర్తింపజేయాలని కూటమి పభుత్వం వినూత్నంగా ఆలోచించింది. దాదాపు 30 సంవత్సరాలుగా విజయవంతమైన డ్వాక్రా సంఘాలను పురుషుల విషయంలో కూడా ఏర్పాటు చేసే ప్లాన్ లో ఉంది. పురుషులతోనూ డ్వాక్రా తరహా గ్రూపులు పురుషులతో గ్రూపులు ఏర్పాటు చేసి, వారికి లోన్లు ఇవ్వటం ప్రారంభిస్తే వారికి సైతం స్వయం ఉపాధిని కల్పించినట్టు అవుతుందని భావిస్తోంది. ఈ క్రమం లోనే

మిగతా 2లో..

## పవన్‌పై జేడీ ప్రశంసలు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్:**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ పై సీబీఐ మాజీ జేడీ, నవ భారత్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ప్రశంసలు కురిపించారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ పై సీబీఐ మాజీ జేడీ, నవ భారత్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ప్రశంసలు కురిపించారు. ఈ నెల 20న పార్వతీపురం మన్యం జిల్లాలో గిరిజన గ్రామాల్లో పర్యటించిన పవన్ నిబద్ధతను పొగుడుతూ ట్వీట్ చేశారు లక్ష్మీనారాయణ. సీబీఐలో పనిచేస్తూ స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేసిన లక్ష్మీనారాయణ రాజకీయాల్లో ప్రవేశించిన విషయం తెలిసిందే. 2019 ఎన్నికల్లో జనసేన తరఫున విశాఖ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ జేడీ ఎన్నికల అనంతరం ఆ పార్టీకి రాజీనామా చేశారు. గత ఎన్నికల ముందు సొంతంగా పార్టీ పెట్టుకున్న లక్ష్మీనారాయణ మిగిలిన నాయకులకు భిన్నంగా ప్రజా సమస్యలపై స్పందిస్తుంటారు. పలు టీవీ చానళ్ల డిబేట్లలో పాల్గొంటూ ప్రభుత్వ కార్యక్రమాలపై తన అభిప్రాయాలను

మిగతా 2లో..

## ప్రభుత్వ "ఉచిత బస్సు"పై షర్మిల సంచలన వ్యాఖ్యలు!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్:** ఏపీలో ఎన్నికల సమయంలో టీడీపీ ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో మహిళలకు ఉచిత బస్సు పథకం ఒకటనే సంగతి తెలిసిందే. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అయినా ఈ పథకం ఇంకా అమలుకు నోచుకోలేదనే విమర్శలు వస్తున్నాయి. ఈ సమయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోగా.. దానిపై షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. అవును... ఏపీలో కూటమి పార్టీలు ఇచ్చిన ఎన్నికల హామీల్లో ఒకటైన మహిళలకు ఉచిత అర్టీసీ బస్సు ప్రయాణం హామీపై తీవ్ర చర్చ నడుస్తున్న సంగతి తెలిసిందే. ఈ పథకం ఇప్పటికీ అమలుకు నోచుకోవడంపై మహిళలు పెదవి విరుస్తున్నారని

మిగతా 2లో..

## జగన్ లేచి పడిన తరంగం !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్ 53వ పడిలోకి అడుగు పెట్టారు. రాజకీయంగా చూస్తే ఆయన ఇంకా యువకుడే. మామూలు సగటు జనం పరిభాషలో ఆ ఏజ్ ని చూస్తే నడి వయసులోకి వచ్చిన వారి కింద లెక్క. జగన్ వరకూ చూస్తే ఒక మెచ్యూరిటీ ఉన్న పొలిటీషియన్ గానే చూస్తారు. ఇక రాజకీయ అనుభవం జగన్ ది చూస్తే పదిహేనేళ్ళ పై దాటి ఉంది. ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి 2009 మేలో జరిగిన ఎన్నికలతో కడప నుంచి ఎంపీగా పోటీ చేశారు. ఆయన వెనక అపుడు రాజకీయ దిగ్గజం వైఎస్సార్ ఉన్నారు. ఆ రోజులలో వైఎస్సార్ అన్న మూడు అక్షరాలు ఉమ్మడి ఏపీలో ప్రభంజనం మాదిరిగా ఉండేవి. అలా తండ్రి చాటు బిడ్డగా వచ్చిన జగన్ కొండంత అండను కేవలం మూడు నెలల ఎంపీ వయసులోనే కోల్పోయారు. ఆ తరువాత నుంచి ఆయన సొంత పోరాటమే అయింది. కాంగ్రెస్ నుంచి ఆయన వేరుపడింది 2010 చివరిలో. ఆ తరువాత ఆయన 2011 మార్చిలో వైసీపీ పేరుతో కొత్త పార్టీని స్థాపించారు. అదే ఏడాది మేలో జరిగిన కడప ఉప ఎన్నిక, పులివెందుల ఉప ఎన్నికల్లో భారీ ఆధిక్యంతో గెలిచారు. ఇక జగన్ ని 2012 మేలో అరెస్ట్ చేశారు. 2013 సెప్టెంబర్ దాకా

మిగతా 2లో..

# ఎడిటర్ వాయిస్

## రూపాయి మహా పతనం

అంతర్జాతీయ మార్కెట్లో రూపాయి విలువ పతనమౌతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుత క్యాలెండర్ సంవత్సరంలో డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ ఒక శాతం క్షీణించింది. ఇదే ఒక రికార్డు కాగా, గురువారం ఈ పతనం మరింత దిగ్భ్రాంతికర స్థాయికి చేరింది. రూపాయి విలువ 85.08కి పడిపోయింది. ఇది ఆ ముందు రోజుతో పోలిస్తే 14 పైసల తగ్గుదల. అంటే ఒక్క డాలర్‌కు బదులుగా 85 రూపాయల ఎనిమిది పైసలు చెల్లించాల్సి వస్తుందన్నమాట! రూపాయి విలువ ఈ స్థాయిలో పతనం కావడం గతంలో ఎన్నడూ లేదు. అందుకే ఈ పరిణామం ఆర్థిక నిపుణుల్లో కలకలం రేపింది. రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా హడావిడిగా దిద్దుబాటు చర్యలు చేపట్టింది. దీర్ఘకాలంలో ఈ చర్యలు ఏమాత్రం సుస్థిర ఫలితాలను సాధిస్తాయో వేచి చూడాల్సిందే! రూపాయి పతనం కొంత కాలంగా కొనసాగుతూనే ఉండటమే ఈ సందేహాలకు కారణం. సెప్టెంబర్ నెల నుండి ఈ పతనం స్పష్టంగానే కనిపిస్తోంది. సెప్టెంబర్ 12న డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రూ.83.98కి పడిపోయింది. అప్పట్లో అదో రికార్డు. ఆ స్థాయికి రూపాయి విలువ పడిపోవడం అదే మొదటిసారి కావడంతో కలకలం రేగింది. మార్కెట్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఆర్థిక నిపుణులు రకరకాల విశ్లేషణలు చేశారు. అయితే, ప్రజలను చీల్చి ఎన్నికల పబ్బాలను గడుపుకునే పనిలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి అప్పట్లో ఈ విషయమే పట్టలేదు. ఫలితంగా పతనంలో రూపాయి కొత్త రికార్డులు సృష్టించడం ప్రారంభమైంది. నిజానికి ఈ ఏడాది ఆగస్టు నెలలోనే ఈ దిశలో సంకేతాలు కనిపించాయి. 'నిశితంగా గమనిస్తున్నాం. 2025 సంవత్సరం వరకు పతనం 84 రూపాయల మార్కుకు చేరకుండా చూస్తాం.' అని ఆర్‌బిఐ వర్గాలు అప్పట్లో మీడియా ప్రతినిధులకు చెప్పినట్లు వార్తలు వచ్చాయి. కాని జరిగింది వేరు. చూస్తుండగానే అక్టోబర్‌లో 84 రూపాయలకు పడిపోయింది. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ రెండవ సారి ఎన్నికైనప్పటి నుండి రూపాయి పతనం మరింత వేగంగా కొనసాగింది. అమెరికా అధ్యక్ష ఫలితాలు వెలువడిన నవంబర్ ఆరున డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ 84.23గా ఉంది. అంతర్జాతీయంగా చోటుచేసుకుంటున్న వివిధ ఇతర పరిణామాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, చమురు ధరలు పెరుగుతాయన్న అంచనాలు కూడా రూపాయి విలువ పతనానికి కారణాలుగా చెబుతున్నారు. మొత్తం మీద రూపాయి వేగంగా పతనం చెందడంతో ఇప్పుడు ఒక డాలర్ విలువ 85 రూపాయలకు పైగా చేరింది. దీంతో రిజర్వు బ్యాంకు వద్ద ఉన్న విదేశీ నిల్వలు వేగంగా కరిగిపోవడం ప్రారంభమైంది. స్టాక్ మార్కెట్‌లోని విదేశీ పెట్టుబడులకు రెక్కలు వస్తున్నాయి. తమ పెట్టుబడుల విలువలు తగ్గిపోతుండటంతో విదేశీ మదుపర్లకు భారత మార్కెట్ ఆశాజనకంగా కనిపించడం లేదు. ఒక్క నవంబర్ నెలలోనే 38 బిలియన్ డాలర్లను విదేశీ పోర్టు ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐలు) ఉపసంహరించుకున్నారు. ఈ ఉపసంహరణ కొనసాగుతూనే ఉంది. దేశీయ మార్కెట్‌పైనా ఇది తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోంది. కొంతకాలంగా సెన్సెక్స్ నేల చూపులు చూస్తుండటమే దీనికి నిదర్శనం.

నరేంద్ర మోడీ దేశ ప్రధానిగా ఎన్నిక కావడానికి దోహదం చేసిన అనేక కారణాల్లో రూపాయి పతనం కూడా ఒకటి. 2014వ సంవత్సరంలో డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 62.33గా ఉండింది. మోడీ అండ్ కో దీనినే దేశ ప్రజల ముందు భూతద్దంలో చూపారు. తాము అధికారంలోకి వస్తే రూపాయిని చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బలోపేతం చేస్తామని, రూపాయి కోసం విదేశాలు క్యూలు కట్టే విధంగా చేస్తామని ప్రచారం చేశారు. కానీ, జరిగింది వేరు. దాదాపుగా ప్రతి ఏడాది రూపాయిది పతనోన్ముఖమే! బలహీనమైన రూపాయి కారణంగా దిగుమతులు మరింత ఖరీదుగా మారుతున్నాయి. ఆ స్థాయిలో ఎగుమతులు లేకపోవడంతో లోటు భారీగా పెరుగుతోంది. దీనికితోడు ఉపాధి అవకాశాలు కుదించుకుపోవడం, తలసరి ఆదాయం పెరగకపోవడం, నిత్యావసర వస్తువుల ధరలు పైపైకే పోతుండటం, జీవన ప్రమాణాలు పడిపోవడం వంటి మోడీ ప్రభుత్వ విధానాల ఫలితాలు కూడా దేశీయ ఆర్థిక రంగాన్ని మరింత సంక్షోభం వైపు నెడుతున్నాయి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## కువైట్ మినీ ఇండియా

ప్రసంగించారు. పశ్చిమాసియా దేశమైన కువైట్‌లో ఇంత మంది భారతీయులను చూడటం ఆనందంగా ఉందన్నారు. తనకు ఇక్కడ మినీ ఇండియా కనిపిస్తోందని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. మీ అందరికీ భారత్ నుంచి ఇక్కడికి రావడానికి 4 గంటల సమయం పడితే.. ఓ భారత ప్రధాని ఇక్కడికి రావడానికి 4 దశాబ్దాల సమయం పట్టిందన్నారు. కాగా, గత 43 ఏళ్లలో కువైట్‌లో పర్యటించిన తొలి ప్రధాని నరేంద్ర మోడీనే కావడం గమనార్హం. ప్రతి సంవత్సరం వందలాది మంది భారతీయులు ఇక్కడికి వస్తున్నారని, అలా కువైట్ సమాజానికి భారతీయతను పరిచయం చేశారని మోడీ అన్నారు. భారతదేశ ప్రతిభ, సాంకేతికత, సంప్రదాయాలను మేళవించి కువైట్ నేలను భారతీయ నైపుణ్య రంగులతో నింపారని ఈ సందర్భంగా ప్రవాస భారతీయులపై ప్రశంసలు కురిపించారు ప్రధాని మోడీ. ఈ దేశ వైద్య రంగానికి భారతీయ వైద్యులు, పారామెడికోలే ప్రధాన బలమని పేర్కొన్నారు. కువైట్ భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడంలో భారతీయ ఉపాధ్యాయుల పాత్ర కీలకంగా మారిందని ప్రధాని మోడీ చెప్పారు. ఈ దేశ నేతలతో ఎప్పుడు మాట్లాడినా భారతీయుల గురించి ప్రశంసిస్తూనే ఉంటారన్నారు. రెమిటెన్స్‌లను స్వీకరించడంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందని తెలిపారు. మీరంతా కష్టపడి పనిచేయడం వల్లే ఈ ఘనత సాధ్యమైందన్నారు. భారత్, కువైట్ దేశాలు అరేబియా సముద్రానికి ఇరువైపులా ఉన్నాయని తెలిపారు. హృదయ సంబంధాలు కూడా దగ్గర చేస్తున్నాయని మోడీ వ్యాఖ్యానించారు. కువైట్ కు అవసరమైన మానవ వనరులు, నైపుణ్యత, సాంకేతికతను అందించడంలో భారత్ ముందంజలో ఉందని తెలిపారు. రాబోయే కాలంలో ఈ రెండు దేశాలు కేవలం వాణిజ్యపరంగానే కాకుండా పరస్పర శ్రేయస్సు కోరుకునే భాగస్వాములు కూడా అవుతాయన్నారు. భారత్‌లోని స్టార్టప్‌లు, సాంకేతిక కువైట్ అవసరాలకు అత్యాధునిక పరిష్కారాలను చూపించగలవని ప్రధాని మోడీ పేర్కొన్నారు. కువైట్ దాదాపు 9 లక్షల మంది భారతీయులకు ఆతిథ్యం ఇస్తోందని, ఇది ఇక్కడి శ్రామిక శక్తిలో 30 శాతం అని చెప్పారు. మొత్తంగా కువైట్ జనాభాలో భారతీయులు 21 శాతం ఉన్నారు. భారతీయులు అందిస్తున్న సేవలను ఇక్కడి నేతలు తరచూ ప్రశంసిస్తూనే ఉంటారని చెప్పారు. కాగా, కరోనా సమయంలో భారత్ కు లిక్విడ్ ఆక్సిజన్ సరఫరా చేసిన కువైట్ ప్రభుత్వానికి ప్రధాని మోడీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు, రామాయణం, మహాభారతం లను అరబిక్ భాషలోకి అనువదించడంపై ప్రధాని మోడీ హర్షం వ్యక్తం చేశారు. 'రామాయణం", "మహాభారతం" అరబిక్ అనువాదాలను చూసి నేను సంతోషిస్తున్నాను. వాటిని అనువదించి ప్రచురించడంలో అబ్దుల్లా అల్-బారన్, అబ్దుల్ లతీఫ్ అల్-నిస్ఫ్ చేసిన కృషిని నేను ప్రశంసిస్తున్నాను. వారి చొరవ ప్రపంచవ్యాప్తంగా భారతీయ సంస్కృతికి ఉన్న ప్రజాదరణను హైలైట్ చేస్తుంది' అని ప్రధాని మోడీ అన్నారు.

## పవన్ కీ రోల్

దక్కాయి. ఏపీలో 164 స్థానాలతో అధికారంలోకి వచ్చింది. ఈ గెలుపు వెనుక పవన్ కారణ మంటూ మోదీ పార్లమెంట్ వేదికగా చెప్పారు. ఈ ఫలితాలతో పవన్ పైన నమ్మకం పెరిగిన మోదీ వచ్చే ఎన్నికల కోసం పవన్ ను దక్షిణాది రాష్ట్రాల పై అస్త్రంగా ప్రయోగించేందుకు సిద్దమయ్యారు. మోదీ ప్రశంసలు యే పవన్ నహీ ఆంధీ హై. కేంద్రంలో మూడో సారి అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్డీఏ పక్ష నేత గా ఎన్నిక కోసం జరిగిన సమావేశంలో అందరి సమక్షంలో పవన్ ను ఉద్దేశించి ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు ఇవి. ఏపీలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావటానికి.. అసలు మూడు పార్టీలు జత కట్టటానికి పవన్ కారణం. ప్రచారంలోనూ పవన్ తన మార్క్ దూకుడు ప్రదర్శించారు. అటు మోదీ, ఇటు చంద్రబాబు పైన గౌరవం చూపిస్తూనే.. జగన్ ఓటమిలో కీలక పాత్ర పోషించారు. సీట్ల విషయంలోనూ రాజీ పడి.. తాను తగ్గి.. కూటమిని నెగ్గేలా చేసారు. పవన్ కు ప్రాధాన్యత పోటీ చేసిన రెండు లోక్ సభ... 21 అసెంబ్లీ స్థానాల్లోనూ విజయం సాధించారు. కేంద్ర మంత్రివర్గం లో స్థానం కూడా కోరలేదు. అదే విధంగా తాజాగా జరిగిన రాజ్యసభ ఎన్నికల్లోనూ తన అన్నకు సీటు రాకపోయినా వేచి చూసే ధోరణితోనే ఉన్నారు. మోదీ మూడో సారి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పవన్ కు ప్రత్యేక గౌరవం అందుతోంది. తాజా ఢిల్లీ పర్యటనలోనూ పవన్ కు కేంద్ర మంత్రులు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు. కోరిన విధంగా నిర్ణయాలు అమలు చేసారు. ఇక, బీజేపీకి ప్రతిష్ఠాత్మకంగా మారిన మహారాష్ట్ర ఎన్నికల్లోనూ పవన్ ప్రచారం చేసారు. అక్కడ పవన్ కు వచ్చిన స్పందన బీజేపీ నాయకత్వాన్ని ఆకర్షించింది. గంజాయిని అరికట్టడంలో సహకరించండి గేమ్ ఛేంజర్ 2024 ఎన్నికల్లో బీజేపీ 240 స్థానాలకు మాత్రమే పరిమితమైంది. మధ్యప్రదేశ్‌లో మాత్రం బీజేపీ క్లీన్ స్వీప్ చేసింది. మరికొన్ని రాష్ట్రాల్లో బీజేపీకి వ్యతిరేక పవనాలు కనిపించాయి. తెలంగాణ లో బీజేపీ 8 స్థానాల్లో గెలుపొందింది. ఇక, జమ్మూ కాశ్మీర్ .. జార?ండ్ లో ఓడిన బీజేపీ ఈ ఏడాది లోనే హర్యానా, మహారాష్ట్రలో తిరిగి విజయం సాధించింది. బీజేపీ నాయకత్వానికి ఈ ఫలితాలు జోష్ పెంచాయి. ఈ ఫలితాలతో జమిలి దిశగా వేగంగా అడుగులు వేస్తున్నారు. జమిలి బిల్లును సభలో ప్రవేశ పెట్టిన కేంద్రం.. ఆ బిల్లులను జేపీసీకి సిఫార్సు చేసింది. ఇక.. 2025 తొలి రెండు నెలల్లో జరిగే ఢిల్లీ, బీహార్ ఎన్నికలు బీజేపీ నాయకత్వ సమర్థతకు పరీక్షగా నిలవనున్నాయి.

## మోడీ, ఈడీలకే కాదు

చెప్పారని మండిపడ్డారు. రైతుబంధు డబ్బులు ఎగ్గొట్టారన్నారు. రైతుబంధు దుర్వినియోగం అయ్యిందని ప్రభుత్వం పచ్చి అబద్ధాలు చెబుతోందని ధ్వజమెత్తారు. తాము రైతుబంధు అమలు చేసిన తర్వాత రైతు ఆత్మహత్యలు తగ్గాయని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ సర్కారు రెండో విడత రైతుబంధు ఇవ్వడం లేదని అన్నారు. రైతుబంధు ఎగ్గొట్టేందుకే కేబినెట్ సబ్ కమిటీ అని అన్నారు. రైతు రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ సర్కారు డొల్లతనం బయటపడిందన్నారు. సీఎం 100 శాతం రుణమాఫీ అయ్యిందంటే.. వాళ్ల ఎమ్మెల్యేలే 70 శాతం అమలైందని అంటున్నారని కేటీఆర్ చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలోని ఏ గ్రామంలో కూడా పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని కేటీఈఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేయలేదని.. రైతుబంధు కూడా ఇవ్వలేదని కేటీఆర్ ఆరోపించారు. వీటిపై తాము అడిగితే సీఎం రేవంత్ రెడ్డికి కోపం వస్తుందన్నారు. ప్రభుత్వం చెప్పే కాకి లెక్కలు తాము నమ్మడం లేదన్నారు. రూ. 26,775 కోట్లు రైతు భరోసా రైతులకు ప్రభుత్వం ఇవ్వాలన్నారు. ఇలాంటి ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు కేటీఆర్. మాజీ సీఎం కేసీఆర్‌ను అగౌరవపరుస్తూ మాట్లాడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కేసీఆర్‌కు గౌరవిమస్తే.. తాము సీఎంకు గౌరవిస్తామని అన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేయడం లేదని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. తమపై ఎన్ని కేసులు పెట్టినా భయపడమని అన్నారు. ఈడీకి భయడం.. మోడీకి భయపడమంటూ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తమకు న్యాయస్థానాల మీద నమ్మకం ఉందని.. ఎన్ని కేసులు పెట్టినా వెనుకడగు వేయమని కేటీఆర్ స్పష్టం చేశారు.

## డ్వాక్రా సంఘాలు

అనకాపల్లి జిల్లాలో 28 గ్రూపులను ఏర్పాటు చేయాలనేది లక్ష్యంగా పెట్టుకున్న కూటమి సర్కార్ ఇప్పటికీ 20 గ్రూపులను ఏర్పాటు చేసింది. గ్రూపులను కామన్ ఇంట్రెస్ట్ గ్రూప్ గా పిలుస్తున్నారు. ఇక డ్వాక్రా సంఘాలు అంటే మహిళలు మాత్రమే కాదు ఇకపై పురుషులు కూడా.. తక్కువ వడ్డీకి పురుషులకు లోన్లు పురుషులు ఆర్థిక స్వావలంబన సాధించడానికి పనికి వస్తాయని కామన్ ఇంట్రెస్ట్ గ్రూపులుగా వీటిని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది. అనకాపల్లిలో ప్రయోగాత్మకంగా 20 కామన్ ఇంట్రెస్ట్ గ్రూపులను ఏర్పాటు చేసి వారికి తక్కువ వడ్డీకి బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. ఐదుగురు సభ్యులతో కామన్ ఇంట్రెస్ట్ గ్రూప్ ఇక రుణాలు సక్రమంగా చెల్లిస్తే డ్వాక్రా సంఘాల మాదిరిగానే వీరికి రుణ పరిమితిని కూడా బ్యాంకులు పెంచే అవకాశం ఉంది. ఐదుగురు సభ్యులు వస్తే చాలు, ఎన్ని గ్రూపులు అయినా ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఈ గ్రూపులను ఏర్పాటు చేస్తున్న యుసిడి పీడీ వెల్లడించారు. ఈ గ్రూప్స్ లో వీరు చేరొచ్చు.. ఇలా చెయ్యాలి భవన నిర్మాణ కార్మికులు ,వాచ్ మెన్లు, రిక్షా కార్మికులు, ఫుడ్ డెలివరీ బాయ్స్, ప్రైవేట్ గా పని చేసే వారు ఎవరైనా సరే 18 ఏళ్ల నుండి 60 ఏళ్లలో ఉన్న పురుషులు కామన్ ఇంట్రెస్ట్ గ్రూప్లో చేరవచ్చు. తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డును వారి దరఖాస్తు తో పాటు అందిస్తే గ్రూప్ ను ఏర్పాటు చేస్తారు.

## మద్యం కేసు

చెదరట్లేదా పార్టీ ఓటుబ్యాంక్. 1998లో చివరిసారిగా భారతీయ జనతా పార్టీ ఢిల్లీని పాలించింది. 2013లో కాంగ్రెస్ ఇక్కడ అధికారాన్ని కోల్పోయింది. అప్పటి నుంచీ ఈ రెండు పార్టీలను కాదని ఆమ్ ఆద్మీకే పట్టం కడుతూ వస్తోన్నారు ఢిల్లీ ఓటర్లు. భారీ మెజారిటీతో ఆప్ అభ్యర్థులను గెలిపిస్తూ వస్తోన్నారు. అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్‌కు ఏ మాత్రం కొరుకుడు పడట్లేదు హస్తినాపురి. ఈ సారి ఎలాగైనా గెలిచి తీరాలనే పట్టుదలతో ఉన్నాయి ఈ రెండు పార్టీలు. అదే సమయంలో అధికారాన్ని నిలబెట్టుకోవడానికీ పక్కా వ్యూహాలను పన్నుతోంది అధికార ఆమ్ ఆద్మీ పార్టీ. వరుసగా మూడోసారి అధికారాన్ని అందుకోవడానికి ఉవ్విళ్లూరుతోంది. దేశ రాజధానిపై తనకు ఉన్న పట్టును నిరూపించుకోవడానికి శాయశక్తులా ప్రయత్నాలు సాగిస్తోంది. ఈ క్రయంలో కేజ్రీవాల్ ఇదివరకే పాదయాత్రను చేపట్టిన విషయం తెలిసిందే. ఈ పరిణామాల మధ్య కేజ్రీవాల్‌కు బిగ్ షాక్ తగిలింది. మద్యం పాలసీ కుంభకోణంలో ఆయనను విచారించడానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులకు అనుమతి లభించింది. ఈ మేరకు ఢిల్లీ లెఫ్టినెంట్ జనరల్ వినయ్ కుమార్ సక్సేనా ఈడీకి అనుమతులను మంజూరు చేశారు. మద్యం పాలసీ రూపకల్పనలో పెద్ద ఎత్తున అవినీతి, మనీ లాండరింగ్ జరిగిందని, ఇందులో అరవింద్ కేజ్రీవాల్ ప్రమేయం ఉందనేది ఈడీ వాదన. ఆయనను ప్రాసిక్యూట్ చేయడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ ఈ నెల 5వ తేదీన లెఫ్టినెంట్ గవర్నర్ కార్యాలయానికి ప్రతిపాదనలను పంపించారు. తాజాగా వీటిపై ఆమోద ముద్ర వేశారు ఎల్జీ వీకే సక్సేనా. దీనిపై ఆప్ తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తోంది. ఎల్జీ నిర్ణయంపై మండిపడుతోంది. అసెంబ్లీఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రాజకీయంగా కక్షసాధింపు చర్యలు చేపట్టడంలో భాగంగా ఎల్జీ వీకే సక్సేనా ఈ ఈడీ ప్రతిపాదనలపై ఆమోదం తెలిపారని మండిపడుతోంది. అరవింద్ కేజ్రీవాల్, ఆప్‌ను అణగదొక్కి అధికారంలోకి రావాలని బీజేపీ తాపత్రయ పడుతోందని ఆరోపించింది. మద్యం పాలసీ కుంభకోణం విచారణ రెండేళ్లుగా కొనసాగుతూ వస్తోందని, ఇప్పటివరకు 500 మందిని విచారించారని, 50,000 పేజీల డాక్యుమెంట్లను రూపొందించారని, 250 చోట్ల దాడులు సాగించారని అయినప్పటికీ- ఒక్క రూపాయిని కూడా రికవరీ చేయలేకపోయారని ఆమ్ తెలిపింది.

## కడుగుతున్నాం

అన్ని విధాలా మోసం చేశారని.. సీఎం విమర్శించారు. తాము వచ్చిన తర్వాత.. రైతు భరోసాను అందరికీ ఇస్తున్నామని.. ఒకరిద్దరు ఎవరైనా అందనివారుంటే.. ఎప్పుడైనా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించామని తెలిపారు. ఎవరూ మినహాయింపు కాదన్నారు. ప్రతి రైతుకు మేలు చేయాలన్న లక్ష్యంతో తాము ముందుకు సాగుతున్నట్టు వివరించారు. ఇంకా కొంత మంది అందని విషయం తన దృష్టికి కూడా వచ్చిందన్న ఆయన ఎవరినీ వదిలేది లేదన్నారు. బీఆర్ ఎస్ హయాంలో రైతు బంధు పంపిణీ అస్తవ్యస్తంగా సాగిందని.. అర్హులు చాలా వరకు నష్టపోయారని తెలిపారు. ఇప్పుడు వారిని కూడా గుర్తించి భరోసా నిధులు ఇస్తున్నామని తెలిపారు. రుణ మాఫీ విషయంలో బీఆర్ ఎస్ విష ప్రచారం చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సమయంలో ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమైంది. తాము అందరికీ ఇస్తున్నా.. ఇవ్వలేదని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ.. ప్రజల్లో అపోహలు సృష్టిం చేప్రయత్నం చేస్తున్నారని.. వీరిని ఎందుకు ఉపేక్షించాలని ఆయన ప్రశ్నించారు. రైతులను, రైతు సమాజాన్ని ఆదుకోవడమే తమ లక్ష్యమని రేవంత్ రెడ్డి తెలిపారు. రైతు భరోసాను ప్రతి గ్రామంలోనూ ఇస్తున్నామని.. లేనిపోని విమర్శలతో బీఆర్ ఎస్ నాయకులు.. రైతుల్లో ఆందోళన రేకెత్తిస్తున్నారని.. వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకుంటే మంచిదని ఆ పార్టీ నాయకులకు సూచించారు.

## పవన్‌పై జేడీ ప్రశంసలు

వెల్లడిస్తుంటారు. మంచిని మంచిగా.. తప్పులను తప్పుగా చెబుతూ తనకు అందరూ సమానమే అన్నట్లు వ్యవహరిస్తున్న మాజీ జేడీ లక్ష్మీనారాయణ పవన్ కల్యాణ్ ను పొగడ్తలతో ముంచెత్తడం చూస్తే ఆయన జనసేనకు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గిరిజన గ్రామాల్లో డోలీ మోతల బాధలు తప్పించాలనే లక్ష్యంతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఏజెన్సీలోని 4 వేల తండాలకు రోడ్లు నిర్మించాలనే లక్ష్యం నిర్దేశించుకున్నారు. 20వ తేదీన సాలూరు నియోజకవర్గం సిరివర వద్ద రూ.9.50 కోట్లతో రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. కాలినడకన గిరిజన గ్రామాలకు వెళ్లిన పవన్ కల్యాణ్ గిరిజనుల యోగక్షేమాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని చూసిన జేడీ లక్ష్మీనారాయణ పవన్ పై ప్రశంసల వర్షం కురిపించారు. గిరిపుత్రుల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్నారని పవన్ ను కొనియాడిన జేడీ లక్ష్మీ నారాయణ "రాజ్యాంగంలోని 46, 244, 244ఏ 275(1) అధికరణలు గిరిజనుల హక్కులను పరిరక్షించాలని వారి సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఉద్దేశించబడ్డాయి. వాటిని సమర్థవంతంగా అమలు చేయడంలో మీ నాయకత్వం కీలకం కావాలని" ఆకాక్షింస్తూ ట్వీట్ చేశారు.

## షర్మిల సంచలన వ్యాఖ్యలు!

అంటున్నారు. ఈ సమయంలో.. ఈ పథకం అమలుపై మంత్రుల బృందంతో కూడిన కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా... ఇప్పటికే ఈ పథకం అమలులో ఉన్న కర్ణాటక, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో అధ్యయనం చేసేందుకు మంత్రుల బృందంతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ నివేదిక వచ్చిన అనంతరం.. దాని ఆధారంగా ఆంధ్రప్రదేశ్ కు అనువైనట్లుగా ఈ పథకాన్ని అమలుచేయానున్నారని అంటున్నారు. ఈ మంత్రుల బృందంలో... రవాణా, మహిళా-శిశు సంక్షేమ శాఖలతో పాటు హోంశాఖ మంత్రులు సభ్యులుగా ఉంటూరు. మరోపక్క ఈ విషయంపై స్పందించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. త్వరలోనే ఏపీలో ఉచిత బస్సు సర్వీసు ప్రారంభిస్తామని తెలిపారు. త్వరలో ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ నేపథ్యంలో... ఈ మంత్రుల కమిటీపై షర్మిల స్పందించారు. ఈ సందర్భంగా... మహిళకు ఉచిత బస్సు బథకం అమలుపై టీడీపీ, జనసేన, బీజేపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని.. కాలయాపన తప్ప ఇచ్చిన హామీ నిలబెట్టుకునే బాధ్యత కనిపించడం లేదని.. అధికారం చేపట్టిన 6 నెలల్లో పండుగలు, పబ్బాలు పేరు చెప్పి దాటేశారని మండిపడ్డారు. ఇప్పుడు మరళా మంత్రివర్గ ఉపసంఘం పేరుతో రోజులు సాగతీతకు సిద్ధమయ్యారని విమర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చంద్రబాబును పలు ప్రశ్నలు సంధిస్తుందని చెబుతూ... ఉచిత ప్రయాణం కల్పించడంలో ఇన్ని బాలారిష్టాలు ఎందుకు..? చిన్న పథకం అమలుకు కొండంత కసరత్తు దేనికోసం..? అని నిలదీశారు! తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే పథకం అమలు చేసి చూపించారు కదా? ఉన్న బస్సుల్లోనే మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నారు కదా? పథకం అమలును బట్టి అదనపు ఏర్పాట్లు చేశారు కదా? అని చెబుతూ ప్రశ్నించిన షర్మిళ... జీరో టిక్కెట్ల కింద నెలకు రూ.300 కోట్లు ఆర్టీసీకి ఇవ్వడానికి మీ ప్రభుత్వం దగ్గర నిధులు లేవా? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా... మహిళల భద్రతకు మీకు మనసు రావడంలేదా..? ఈ పథకం అమలుకు ఎప్పుడైనా సిద్ధంగా ఉన్నామని ఆర్టీసీ యాజమాన్యం చెప్తుంటే మీకొచ్చిన ఇబ్బంది ఏంటి..? అని అని ప్రశ్నించిన షర్మిల... కనీసం నూతన సంవత్సర కానుకగా అయినా మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని మీ చిత్తశుద్ధి ఏంటో నిరూపించుకోవాలని సూచించారు.

## జగన్ లేచి పడిన తరంగం !


అంటే ఏకంగా పదహారు నెలల పాటు ఆయన జైలులో ఉన్నారు. 2012 ఉప ఎన్నికలు జగన్ జైలులో ఉన్నపుడే వచ్చాయి. అలా జగన్ వాటిలో తొంబై శాతం పైగా గెలుచుకుని వైసీపీ సత్తా చాటారు. 2014లో తృటిలో అధికారం కోల్పోయారు. పిన్న వయసులోనే ఏపీకి ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. ఇంకో వైపు చూస్తే జగన్ ఆనాడు దేశంలోనే అత్యంత బలమైన నాయకురాలుగా ఉన్న సోనియాగాంధీని ఎదిరించారు. అలాగే రాజకీయ దురంధరుడు చంద్రబాబుని కూడా ఏకకాలంలో ఎదుర్కొన్నారు. ఇలా తనలోని ఫైర్ ని జోరుని చూపిస్తూ 2019 ఎన్నికల దాకా సాగారు. ఈ క్రమంలో ఆయన చేపట్టిన పాదయాత్ర ఒక సంచలనం అయింది. ఇక చూడాల్సింది ఏంటి అంటే 2019లో వైసీపీకి 151 సీట్లు దక్కడం. అలా తిరుగులేని నేతగా అయిదేళ్ళ పాటు సీఎం గా వ్యవహరించారు. అయితే జగన్ మొత్తం పదిహేనేళ్ళ రాజకీయ జీవితాన్ని చూస్తే ప్రతిపక్షంలో ఉన్నపుడు అధికారంలో ఉన్నపుడు అని విభజించాలని అంటారు. విపక్షంలో ఉన్నపుడు ఆయనలో ఫైర్ వేరే లెవెల్ లో ఉండేది. క్యాడర్ తో జనంతో మమేకం అవుతూ వచ్చారు. అదే అధికారంలో ఉన్నపుడు మాత్రం తాడేపల్లి ప్యాలెస్ కే పరిమితం అయ్యారని లీడర్స్ ని క్యాడర్ ని దూరం పెట్టారని కూడా ప్రచారంలో ఉంది. దాని వల్లనే ఆయన తిరిగి విపక్షం లోకి వచ్చారు అన్నది కూడా రాజకీయ విశ్లేషణ. గత ఆరున్నర నెలలుగా జగన్ మళ్లీ విపక్షంలో ఉంటున్నారు. జగన్ కి విపక్షం కొత్త కాదు కానీ అధికారమే కొత్త. అందుకే ఆయన ఆ సమయంలో ప్రభుత్వాన్ని పార్టీని బ్యాలెన్స్ చేసుకోవడంలో తడబడ్డారా అన్న చర్చ ఉంది. ఇక ఎవరెన్ని చెప్పినా జగన్ ది ఒక విభిన్న పంథాలో సాగే రాజకీయం. ఆయన రొటీన్ పాలిటిక్స్ కి దూరం. ఆయన అనుకున్నదే చేస్తారు అని అంటారు. భారీ ఓటమి దక్కినా ఈ రోజుకీ జనాలు దేవుడు మళ్లీ తనను గెలిపిస్తారు అని ఆయన నమ్ముతున్నారు. ఈ క్రమంలో మధ్యలో ఉన్నది క్యాడర్ లీడర్ ని కూడా దారికి తెచ్చుకునే ప్రయత్నం అయితే మెల్లగా సాగుతోంది. అయితే జగన్ లో మునుపటి ఫైర్ చూడాలని క్యాడర్ కోరుకుంటోంది. అలాగే ఆయన జనంతో మమేకం కావాలని అంటున్నారు. పడి లేచి పడిన తరంగంగా ప్రస్తుతం జగన్ రాజకీయ దశ సాగుతోంది. తిరిగి ఉవ్వెత్తిన కెరటంగా ఎగిసిపడాలని పార్టీ జనాలు కోరుతున్నారు. జగన్ పుట్టిన రోజు వేళ వైసీపీ నేతలు కాబోయే సీఎం ఆయనే అంటున్నారు. అయితే రాజకీయాల్లోనే కాదు ఏ రంగంలో అయినా ఏ విషయంలో అయినా దక్కిన వస్తువు కానీ పదవి కానీ డబ్బు కానీ మరేది అయినా చేజారింది అంటే తిరిగి దక్కించుకోవడం అసాధ్యం కాదు కానీ చాలా కష్టించాల్సి ఉంటుంది. మరి వైసీపీ అధినేత ఏ వ్యూహాలతో హోల్తో ముందుకు సాగుతారు అన్నది చూడాలి. షెడ్యూల్ ప్రకారం 2029లో ఎన్నికలు వస్తే కనుక ఆనాటికి జగన్ వయసు అచ్చంగా 57 ఏళ్ళకు దగ్గర పడుతుంది. వైఎస్సార్ 55 ఏళ్ల ఏజ్ లో తొలిసారి సీఎం అయ్యారు. మరి తండ్రి మాదిరిగా రాజకీయ స్థితప్రజ్ఞతను చూపిస్తూ ప్రత్యర్థుల వ్యూహాలకు ధీటైన ప్రతి వ్యూహాలు రూపొందిస్తే కనుక పడిన కెరటం మళ్ళీ ఉవ్వెస్తున ఎగిసి నింగిని చుంబిస్తున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...







కాకినాడ తూర్పు గోదావరి

డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం/ డిసెంబర్/22/2024





www.viswam voice.com


# పేదలకు ఇళ్ళ పట్టాలు పంపిణీ

## పేదలందరికీ సొంతిల్లు : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** నిరుపేదలకు కూడు గూడు గుడ్డ కల్పించడమే తమ కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. 49వ డివిజన్ పరిధిలోని సింహాచలంనగర్ లో జరిగిన సభలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు టీడీపీ ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ తదితరులతో కలిసి 250 మంది పేదలకు ఇళ్ళ పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ లక్ష్యం ఎప్పుడూ పేదలకు మేలు చేయడమేనని, దీనిలో భాగంగానే 2014 నుంచి 2019 వరకూ టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో ఆధునిక సాంకేతికతతో టిడ్కో ఇళ్లను నిర్మించిందని, కాని తరువాత అధికారంలోకి వచ్చిన వైకాపా ఆ ఇళ్లను అర్హులకు ఇవ్వకుండా శిధిల స్థితికి చేర్చిందని మండిపడ్డారు. తాము పేదలకు నీడ ఇవ్వాలని చూస్తే వైకాపా ఆ నీడ లేకుండా చేసేందుకు ప్రయత్నాలు చేసిందని, ఎన్నికల సమయంలో వైకాపా ప్రబుద్ధుడు ఒకరు రాత్రికి రాత్రే పేదలను మోసం చేసేందుకు ఎందుకూ పనికి రాని 20 వేల పట్టాలు తయారు చేయించాడని మండిపడ్డారు. అవి నాలుక గీసుకునేందుకు కూడా పనికిరావని ప్రజలు కూడా గ్రహించారని అన్నారు. ఇంటి స్థలాల కోసం రైతుల నుంచి స్థలాలు కొనకుండానే ఇళ్ళ పట్టాలు అంటూ హడావిడి చేసి ప్రజలను మభ్యపెట్టారని, విమర్శించారు. అందుకే ప్రజలు ఆ ప్రబుద్ధుడికి తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ప్రస్తుతం సింహాచలం నగర్‌లోని సుమారు 250 మంది పేదలకు ఇళ్ళ పట్టాలు ఇవ్వడం జరుగుతోందన్నారు. గతంలో వీరికి స్థలాలు ఇవ్వగా వారి పట్టాలను రెవెన్యూ వారు హౌసింగ్ లోన్ నిమిత్తం వారి వద్దనే ఉంచారని, ప్రస్తుతం తీరిపోవడంతో సుమారు 250 మంది అర్హులకు పట్టాలు అందచేస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వివరించారు. ఇదే ప్రాంతంలో గతంలో 390 మందికి పట్టాలు అందించడం జరిగిందని గుర్తు చేశారు. ఇళ్ళ పట్టాల కోసం పేదలు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వనవసరం లేదన్నారు. ఈ విషయంలో స్థానిక టీడీపీ, కూటమి నాయకులు అప్రమత్తంగా ఉండాలనిసూచించారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే కాకుండా గెలిచాక కూడా నిత్యం ప్రజల్లోనే తిరుగుతూ వారి సంక్షేమానికి కృషి చేసే యువ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు నిజమైన ప్రజా నాయకుడని ప్రశంసించారు. ప్రజలతో మమేకమైన వారినే ప్రజలు అభిమానిస్తారు. అలాంటి నాయకత్వ లక్షణాలు వాసులో ఉన్నాయని అన్నారు. టీడీపీ, కూటమి ప్రభుత్వం పేదల కోసమే పని చేస్తుందని పేర్కొన్నారు. లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచపల్లి ప్రసాద్ అధ్యక్షతన, 49వ డివిజన్ ఇన్‌ఛార్జ్ దుత్తరపు గంగాధర్, అధ్యక్షులు నేమాలి శ్రీను సంయుక్త పర్యవేక్షణలో జరిగిన కూటమి నాయకులు కాశి నవీన్ కుమార్, రెడ్డి మణేశ్వరరావు, బుడ్డిగ రాధా, నక్కా చిట్టిబాబు, మజ్జి రాంబాబు వై శ్రీను, కొయ్యల రమణ, మరుకుర్తి రవి యాదవ్, దొండపాటి శంకరరావు, మాలే విజయలక్ష్మి, రుంకాని విజయ్, కోరుమిల్లి విజయశేఖర్, కొత్తల కిషోర్, బేసరి చిన్ని, సింహా నాగమణి అధిక సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ధ్యానంతో మనసుకు ప్రశాంతత

## జ్ఞాపకశక్తి ,ఏకాగ్రత పెరుగుతాయి

## రాజమహేంద్రి కాలేజీలో ధ్యాన దినోత్సవంలో ఆర్ట్ ఆఫ్ లింగ్ ప్రతినిధులు





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ధ్యానం వలన మనసు ప్రశాంతంగా ఉంటుందని, తద్వారా అనుకున్న పనులు సక్రమంగా చేయగలమని ఆర్ట్ ఆఫ్ లివింగ్ సీనియర్ టీచర్ శ్రీనివాసరావు,ఆర్ట్ ఆఫ్ లివింగ్ డిటిసి పివిఎస్.కృష్ణారావు,ఆర్ట్ ఆఫ్ లివింగ్ వాలంటీర్ జె.వాసంతి పేర్కొన్నారు. ప్రపంచ ధ్యాన దినోత్సవంగా డిసెంబరు 21వ తేదీని ఐక్యరాజ్య సమితి ప్రకటించిన నేపథ్యంలో మొట్టమొదటి ధ్యాన దినోత్సవాన్ని ఆర్ట్ ఆఫ్ లింగ్ ఆధ్వర్యాన రాజమహేంద్రి మహిళా కళాశాలలో శనివారం నిర్వహిచారు. ఈసందర్భంగ కృష్ణారావు మాట్లాడుతూ ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు శ్రీ శ్రీ రవిశంకర్ గురూజీ కృషి వలన ప్రపంచ ధ్యాన దినోత్సవం ప్రకటించారని, ఐక్యరాజ్య సమితిలో ఈరోజు సాయంత్రం ఆయన కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం కూడా చేస్తున్నారని తెలిపారు. సర్వేజనా సుఖినోభవంతు అనే మన భారతీయ సంప్రదాయానికి అనుగుణంగా అందరూ సుఖంగా ఉండాలంటే ,అందదండంగా జీవించాలంటే ధ్యానం కీలక పాత్ర వహిస్తుందని అన్నారు. ముఖ్యంగా మహిళలు తలచుకుంటే అన్ని కుటుంబాలు బాగుంటాయని,అందుకే విద్యార్థినులు ధ్యానం చేయడం వలన కుటుంబాల్లోమంచి మార్పు వస్తుందని అన్నారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతిఒక్కరు ఆనందంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రపంచ వ్యాప్తంగా ధ్యాన దినోత్సవాన్ని ప్రకటించి, ఈరోజే తొలి కార్యక్రమాన్ని ప్రపంచమంతా మొదలు పెట్టిందని అన్నారు. ధ్యానం వలన ఆరోగ్యం బాగుంటుందని, మనఃశాంతి లభిస్తుందని, చదువులో పురోగతి ఉంటుందని వివరించారు. ధ్యానం వలన జ్ఞాపక శక్తి పెరిగి, చదివిన దంతా గుర్తు ఉంటుందని, ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు. వాసంతి,ఎం ఉషావాణి, మాట్లాడుతూ రోజువారీ పనులు చేయడంతో పాటు మనసుని కూడా శుభ్రంగా ఉంచుకునే అలవాటు చేసుకోవా లని, అందుకు ధ్యానం ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. మనకు మనం కృతజ్ఞత చెప్పుకోవాలని, మనసుని ప్రశాంతంగా ఉంచుకుని, ఏ పని ముందు చేయాలి ఏది తర్వాత చేయాలి అనేది నిర్ధారించు కోవాలి.. సానుకూల దృక్పథం అలవర్చుకోవాలి అని సూచించారు. అనంతరం విద్యార్థినులతో చిన్నపాటి వ్యాయమాలు, ధ్యానం చేయించారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.కె.ఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వాడి వేడిగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా

# పరిషత్ సర్వసభ్య సమావేశం

## ప్రభుత్వ విప్ గాముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు

## కాకినాడ రూరల్ సమస్యల(కాల్వలు కబ్జా)పై గలమెత్తిన పంతం నానాజీ










**కాకినాడ జిల్లా పరిషత్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని రైతులకు రబీ సాగులో నాణ్యమైన విత్తనాలు సరిపడా ఎరువులు అందుబాటులో ఉండేలా చూడడంతో పాటు రబీ సాగుకు నీటి యద్దడి లేకుండా అధికారులు ప్రణాళిక ప్రకారం పని చేయాలని జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్ణయించింది. శనివారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం కాకినాడ జడ్పీ సమావేశ హాలులో చైర్మన్ విప్పర్తి వేణుగోపాల రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు శాసనమండలి సభ్యులు తోట త్రిమూర్తులు, ఐవీ.రావు, అనంత ఉదయ్ భాస్కర్, కుడిపూడి సూర్య నారాయణ, రాజమండ్రి రూరల్ అనపర్తి, కాకినాడ రూరల్, మండపేట, పి.గన్నవరం శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, పంతం నానాజీ, వేగుళ్ళ జోగేశ్వరరావు, గడ్డి సత్యనారాయణ, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన రాముడు, చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వ భారత్, ట్రైనీ కలెక్టర్ హెచ్ఎస్ భావన, డా.బీఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇన్చార్జి డీఆర్వో కె.మధవి ఇతర అధికారులను జడ్పీ చైర్మన్ వేణుగోపాల రావు సభకు స్వాగతం పలుకగా, తొలుత ప్రభుత్వ విప్ గా తొలి సారిగా సభ విచ్చేసిన ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబుకు గౌరవ జెడ్పీ చైర్మన్ వేణుగోపాల రావు శుభాకాంక్షలు తెలియజేసి వేదికపైకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు సభను ఉద్దేశించి మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనను ప్రభుత్వ విప్ గా నియమించిన తర్వాత తొలిసారిగా జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశం ఆధ్వర్యంలో చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామ, మండలం స్థాయిలోని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజా సమస్యలు చర్చించేందుకు ఈ సభ చక్కని వేదిక అని అన్నారు. సభలో పాల్గొన్న గౌరవ సభ్యులు ఈ వేదికను సద్వినియోగం చేసుకుని, సమస్యల పరిష్కారించడం ద్వారా ప్రజలకు మరింత చెరువఅవుతు ముందుకు సాగలని దాట్ల సుబ్బరాజు గౌరవ జేడ్పీసీ, ఎంపీపీలకు సూచించారు. అనంతరం సభ యధావిధిగా అజెండాలోని వ్యవసాయం, జలవనరులు, వైద్య ఆరోగ్యం, డ్వామా, డీఆర్డీఏ, ఉచిత ఇసుక విధానం తదితర శాఖల అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ వేణుగోపాలరావు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలకు నేరుగా సంబంధం ఉన్న ఏకైక శాఖ పంచాయతీ రాజ్ అని ప్రజా పరిషత్ గౌరవ సభ్యులు తమ పరిధిలోని ప్రజా సమస్యలను మండల జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చక్కటి కృషి చేస్తున్నారన్నారు. ఏకైకకీలకమైన అంశాలపై గౌరవ సభ్యులు, ఎంపీపీలు, శాసన మండలి, శాసన సభ్యులు, లేవనెత్తిన సూచనలు, సలహాలను పరిగణలోకి తీసుకుని అధికారులతో సమన్వయం చేసుకొని పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. వ్యవసాయ శాఖకు సంబంధించి డిసెంబర్ మొదటివారం నుంచి జిల్లాలు రవి సీజన్ సంబంధించిన పనులను రైతులు మొదలుపెట్టారన్నారు. రబీ సీజన్ లో రైతు అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా జలవనరుల శాఖకు సంబంధించి రబీలో గోదావరి, ఏలేరు రిజర్వాయర్ ఆయు కట్టుకింద ఉన్న రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించేందుకు తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు . వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించి జిల్లాలో అన్ని పిహెచ్సి, అర్బన్ పీహెచ్సీల ద్వారా నాణ్యమైన వైద్యం అందించడంతో పాటు సరిపడా మందులు, వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా చేపట్టిన సీసీ రోడ్ల, సీసీ డ్రైన్స్, పశువుల షెడ్డు నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. గత మూడు సంవత్సరాలగా గౌరవ జడ్పిటిసి సభ్యులు తమ మండల పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన 50 శాతం బిల్లులను జనవరి మొదటి వారం నుంచి తమ బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, మిగిలిన 50శాతం రానున్న మార్చి నాటికి విడుదల చేయడం జరుగుతుందని చైర్మన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక పంపిన విధానం సక్రమంగా జరిగేందుకు క్షేత్రస్థాయి అధికారులు దృష్టి పెట్టాలన్నారు. మండల గ్రామస్థాయిలో నిర్మిస్తున్న ప్రభుత్వ పనుల కు సంబంధించిన శంకుస్థాపన ప్రారంభోత్సవ శిలాఫలకాలపై ప్రోటోకాల్ ప్రకారం గౌరవ జడ్పిటిసిల పేర్లు రాయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రతి మూడు నెలలకు జరిగే ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సర్వసభ్య సాధారణ సమావేశానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఫలవంతమైన చర్చకు సహకరించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు జడ్పీ చైర్మన్ వేణుగోపాల రావు ధన్యవాదాలు తెలియజేశారు. శాసనమండలి సభ్యులు ఐవీ.రావు మాట్లాడుతూ జిల్లా పరిషత్తు పరిధిలోని చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను సకాలంలో అందించాలన్నారు. స్థానిక సంస్థల పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులకు తమ పీఎఫ్ స్లిప్పులు విడుదల చేయాలన్నారు. అదేవిధంగా కారుణ్య నియామకాల ఖాళీగా భర్తీ పూర్తి చేయాలన్నారు. శాసనమండలి సభ్యులు కుడిపూడి సూర్య నారాయణ మూర్తి మాట్లాడుతూ వ్యవసాయ ఇరిగేషన్, డ్రైనేజీ కాలువలు పరిశ్రమలు, సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలను విడుదల చేయకుండా కట్టుదట మన చర్యలు చేపట్టాలన్నారు. శాసనమండలి సభ్యులు తోట త్రిమూర్తులు మాట్లాడుతూ గౌరవ జడ్పిటిసి సభ్యులు తమ పరిధిలో చేపట్టిన వివిధ పనులకు బిల్లులు విడుదల చేయాలన్నారు. సామాన్యుడికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానం ద్వారా ప్రయోజనం చేకూర్చే విధంగా చూడాలన్నారు. ఇసుక రాంపుల వద్ద సరిహద్దులు దాటి ఇసుక తవ్వడం, రాత్రి 9 గంటల వరకు లోడింగ్ చేయకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఎమ్మెల్సీ అనంత ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ గౌరవ జడ్పిటిసి సభ్యులు సుధీర ప్రాంతాల నుంచి ప్రయాణించి సర్వసభ్య సమావేశాలకు, స్థాయి సంఘాల సమావేశాలకు హాజరవుతున్నారని వారి సమయం వృధా కాకుండా గత సమావేశంలో లేవనెత్తిన అంశాలకు తీసుకున్న చర్యలపై యాక్షన్ టేకెన్ రిపోర్టు ఇవ్వాలన్నారు. రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ ఎత్తిపోతల పథకం ప్రయోజనాలను ఒకసారి పర్యవేక్షించాలన్నారు. పంపులు మరమ్మతులు, బిల్లులు మంజూరు కాకపోవడం వంటి సమస్యల ద్వారా ఎత్తిపోతల పథకం లక్ష్యం నిర్వీర్యం అవుతుందని వీటిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రబీ సీజన్ లో రైతులకు ఎరువులు, నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలన్నారు. గత ప్రభుత్వం గ్రామస్థాయిలో ఏర్పాటుచేసిన రైతు భరోసా కేంద్రాలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు సేవా కేంద్రాల కింద పేరు మార్చడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు పైబడిన అధికారులు పాత విధానంలోనే ఉండిపోయారని, ఈ పేరు మార్పుపై క్షేత్రస్థాయి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు అనుగుణంగా రైతులు తమకు ఇష్టం వచ్చిన రైస్ మిల్లులకు ధాన్యాన్ని అమ్ముకునే వెసులుబాటు కల్పించాలన్నారు. మండపేట శాసనసభ్యులు వేగళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ మూడు నెలలకు ఒకసారి నిర్వహించే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సర్వసభ్య సమావేశం కీలక అంశాలు చర్చించేందుకు సద్వినియం చేసుకోవాలన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయం చేసుకొని సమయ భావం పాటించాలన్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు పంతం నానాజీ మాట్లాడుతూ కాకినాడ గ్రామీణ వాకలపూడి, వలసపాకల, రమణయ్య పేట పరిసరం ప్రాంతాల్లో వివిధ పరిశ్రమల నుంచి విడుదలవుతున్న దుమ్ము, వాయు కాలుష్యలపై తగు చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా కొంగోడు వద్ద ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరారు. పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ స్థానిక సంస్థలకు అత్యధిక నిధులు ఇచ్చిన ఘనత గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దక్కుతుందన్నారు. పి గన్నవరం మండలంలోని నరేంద్ర పురంలో ఉన్న పీహెచ్సీలో వైద్య సేవలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలన్నారు. సమావేశంలో డిప్యూటీ చైర్మన్ మెరుగు పద్మలత, జేడ్పీ సీఈవో వీవీవీఎస్.లక్ష్మణరావు, డిప్యూటీ సీఈవో రామ్ మోహన్ ఏవో ఎం.బుజ్జిబాబు ఇతర అధికారులు, జిల్లా ప్రజా పరిషత్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి నాయకులు , కార్యకర్తలు, అభిమానులతో భారీ ర్యాలీతో సాన సతీష్ (ఎంపీ )కి

# ఘనస్వాగతం

## రూరల్ టిడిపి కో కో ఆర్డినేటర్ కటకం శెట్టి వెంకట ప్రభాకర్ (బాబి)




**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్**

రాజ్యసభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసి మొట్ట మొదటి సారిగా కాకినాడ వస్తున్న రాజ్యసభ సభ్యులు సాన సతీష్ బాబు కు రూరల్ నియోజకవర్గం టిడిపి నాయకులు కార్యకర్తలు సోదరీమణులు ర్యాలీగా తరలివచ్చి ఘనస్వాగతం పలకాలని రూరల్ టిడిపి కో కో ఆర్డినేటర్ కటకం శెట్టి వెంకట ప్రభాకర్ (బాబీ) పిలుపు నిచ్చారు. టిడిపి కార్యాలయం లో నిర్వహించిన మీడియా సమావేశంలో కటకం శెట్టి వెంకట్ ప్రభాకర్ (బాబీ) మాట్లాడుతూ రాజకీయాల్లో యువతను ప్రోత్సహిస్తూ ఇప్పటి వరకు తెర వెనక ఉండి, నారా లోకేష్ ప్రియ మిత్రునిగా, రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసి సొంత గడ్డ కాకినాడ కు విచ్చేస్తున్న సాన సతీష్ బాబు కు పార్టీ శ్రేణులు అభిమానులు వెలాదిగా తరలివచ్చి ఘన స్వాగతం పలకాలన్నారు. తన ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ఏర్పాటు చేశామని సుమారు 100 కార్లతో నాయకులు కార్యకర్తలతో రాజమహేంద్ర వరం ఎయిర్ పోర్ట్ కి తరలి వెళ్లి జగ్గం పేట, కత్తిపూడి, పిఠాపురం మీదుగా కాకినాడ రూరల్ తిమ్మాపురం చేరుకుంటుందని, తిమ్మాపురం నుండి సుమారు 2000 బైక్ ల తో భారీ ర్యాలీ ఏర్పాటు చేశామని పార్టీ శ్రేణులు అభిమానులు తరలిరావాలని కోరారు. ఈ ర్యాలీ కోసం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాయకులు కార్యకర్తలు అభిమానులు క్రమ శిక్షణ తో జాగ్రత్తలు పాటిస్తూ ర్యాలీ లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ మీడియా సమావేశంలో గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా ప్రకాశ్ గౌడ్, మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొల్ల బత్తుల అప్పారావు, కర ప మాజి ఎంపిపి గుల్ల పల్లి శ్రీనివాస్, కాకర్లపల్లి చలపతి, కముజు నెహ్రూ, గుడాల లోవరాజు, వాసంశెట్టి సత్తిబాబు, పిల్లి వీరభద్రరావు, దాసరి దొరబాబు, కర్రి శ్రీను, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పారిశుధ్య నిర్వహణకు పెద్దపీట

### చైర్‌పర్సన్ రాణి

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** మండపేటలో పారిశుధ్య నిర్వహణ కు పెద్దపీట వేస్తున్నట్లు మండపేట పురపాలక సంఘం చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి పేర్కొన్నారు.మండపేట పట్టణంలో మేజర్, మైనర్ డ్రైన్లు వార్షిక పూడికతీత పనులలో భాగంగా స్థానిక 20వ వార్డు వైస్సార్ కాలని మేజర్ మైనర్ డ్రైన్లలో చేపట్టిన పూడికతీత పనులను శనివారం పతివాడ నూక దుర్గారాణి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం.సత్తిరాజు, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు యరమాటి వెంకన్నబాబు, కార్యకర్తలు గనిపే భూషణం, పేరూరి మాధవి, కొమ్మోజు నాగేశ్వరరావు, శానిటరీ సెక్రెటరీ వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.



## సిద్ధార్థ స్కూల్ (గౌతమ్) నందు జాతీయ గణిత దినోత్సవం వేడుకలు

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** జాతీయ గణిత దినోత్సవం సందర్భముగా ముందస్తు వేడుకలు శ్రీ సిద్ధార్థ స్కూల్ (గౌతమ్) నందు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా విద్యార్థులచే తయారు చేయబడిన వివిధ రకాల గణిత మోడల్స్‌ను విద్యార్థులు ప్రదర్శించారు. స్కూల్ కరస్పాండెంట్ ఎ.వి.వి. సత్యనారాయణ, గణిత ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



### జన కళ్యాణ్ టి.ఐ.ఆఫీస్ నందు
## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**- జనకళ్యాణ్ సంస్థ మేనేజర్ జి.శ్రీను**



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్:** జనకళ్యాణ్ టిఐ ఆఫీస్ నందు ఘనంగా కమ్యూనిటీ క్రిస్మస్ ఈదరపల్లి హనుమాన్ థియేటర్ రోడ్‌లో ఉన్న జనకళ్యాణ్ టి ఐ ఆఫీస్ నందు రెడీమ్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శనివారం నాడు కమ్యూనిటీ క్రిస్మస్ కార్యక్రమం ను పాస్టర్ విజయబాబు గారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించటం జరిగింది ఈ కమ్యూనిటీ క్రిస్మస్ వేడుక ల్లో భాగంగా జనకళ్యాణ్ టి ఐ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీను మాట్లాడు తూ గత 4 సంవత్సరాలు నుండి జనకళ్యాణ్ సంస్థ క్రమం తప్పకుండ కమ్యూనిటీ క్రిస్మద్ కార్యక్రమం ను కమ్యూనిటీ సభ్యుల సహకారంతో రీడమ్ చారిటబుల్ ట్రస్ట్ వారిసంయుక్త భాగస్వామ్యం తో నిర్వహించడం జరిగుతుంది.ఈ కార్యక్రమం లు ఆఫీస్ లో నిర్వహించటానికి ప్రధాన ఉద్దేశం కమ్యూనిటీ లో ఐక్యత మరియు ఆధ్యాత్మికత అలవార్చు కోవటానికి మరియు ఆరోగ్య కరమైన జీవితాన్ని పెంపొడించుకోవటానికి ఈ కమ్యూని టీ ఈవెంట్స్ ద్వారా కమ్యూనిటీకి అవగాహనా కల్పించటం జరుగుతుంది అని వివరించటం జరిగింది. ఈ కమ్యూనిటీ క్రిస్మద్ కార్యక్రమం మునకు ముమ్మిడివరం మండలం నుండి రాష్ట్ర డ్వాక్ర, అంగన్వాడీ మహిళా సాధికార ఆర్గనైసింగ్ సెక్రటరీ మెండి కమల , కమ్యూనిటీ లీడర్స్ అయినా సతీస్, భావన, సత్తిబాబు, కడలి సత్యనారాయణ మరియు కమ్యూనిటీ సభ్యులు, టి ఐ స్టాఫ్ రమణి, లోకేష్, శ్రీనివాస్ పీర్ ఎడ్యుకేటర్స్ గుర్రాల అమల, శ్యాంమల , రామలక్ష్మి తదితరులు పాల్గొనటం జరిగింది.

# కూటమి ప్రభుత్వంపై తోట ఫైర్

**- అడుగడుగునా బెల్ట్ షాపుల పర్వం - మద్యం వ్యాపారాల్లో 20 శాతం కమిషన్లు - తారాస్థాయికి చేరిన ఇసుక దోపిడీ - రిజిస్ట్రేషన్ ఫీజులు పెంపు - సంపద సృష్టిస్తానని ప్రజల నడ్డి విరిచారు**



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** సంపద సృష్టిస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రగల్భాలు పలికి ఇప్పుడు అన్ని చార్జీలు పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తున్నారని మండపేట నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ధ్వజమెత్తారు.ఆయన ఆధ్వర్యంలో మండపేట విజయలక్ష్మి నగర్ లో వైసిపి కార్యలయం వద్ద మాజీ ముఖ్యమంత్రి జగన్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.తొలుత రాజరత్న సెంటర్ లోని దివంగత మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహంకు పులమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కార్యలయం వద్ద చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, వైసిపి నేత లు రెడ్డి రాధాకృష్ణ,వేగుళ్ళ పట్టాభిరామయ్య చౌదరి, కర్రీ పాపా రాయుడు, బురిగా ఆశీర్వాదంల సమక్షంలో కేక్ కట్ చేశారు.అభిమానులు నియోజకవర్గ నలుమూల నుండి భారీ సంఖ్యలో తరలి వచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు మద్యం షాపుల్లో ప్రజా ప్రతినిధులు జోక్యం ఉండదని చెప్పార న్నారు. దీనికి విరుద్ధంగా అడుగడుగునా బెల్ట్‌షాపులు వెలిసా యని విమర్శించారు. మద్యం వ్యాపారంలో 20 శాతం కమిషన్లు ప్రతినిధులు గుంజు తున్నారని ఆరోపించారు. మండపేట మునిసి పల్ కార్యలయంకు కుత వేటు దూరంలో మద్యం షాప్ ఏర్పాటు చేశారన్నారు.జగన్ హయంలో ఎక్కడో దూరంగా వుండే మద్యం షాపులను గుడి, బడి, చర్చిల వద్ద చేర్చారని ఎద్దేవా చేశారు. ఇసుక దోపిడీ భారీగా వుందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి వుండమట్ల వాసు, వైసీపీ నాయకులు గారపాటి అశోక్,పిల్లా వీరబాబు, యారమాటి వెంకన్న బాబు,పలివేల సుధాకర్, పెంకే గంగాధర్, పెంకే వెంకట్రావు, షేక్ అలీఖాన్ బాబా,సాధనల శివ భగవాన్,మొండి మురళి, వల్లూరి రామకృష్ణ, ముక్కా దలీయ్య, మహంతి అసిరి నాయుడు, శెట్టి నాగేశ్వరరావు, జెడ్పీటీసీలు, ఎంపిపి లు, సర్పంచ్ లు,వార్డు మెంబర్‌లు, కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అబ్బురపరిచిన ప్రతిభ



**- శ్రీ సాయి విజ్ఞాన్ విద్యార్థి కలర్ పెన్సిల్ పెయింటింగ్ - అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ల చిత్రపటం**

**మండపేట మండలం, విశ్వం వాయిస్ న్యూస్:** రాయవరం శ్రీ సాయి విజ్ఞాన్ విద్యాసంస్థలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎం పీ సీ విభాగంలో చదువుతున్న దాస్యం వెంకట త్రివిక్రమ్ కలర్ పెన్సిల్ లతో విశేష ప్రతిభ కనబరిచి ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు చిత్రపటం రూపొందించాడు. ఈ చిత్రపటాన్ని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావుకు బహుకరించారు. ఈ సందర్భంగా అద్భుత చిత్ర శైలిని ప్రదర్శించిన త్రివిక్రమ్ ను ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు,కళాశాల చైర్మన్ మల్లిడి అమ్మిరెడ్డి, రాయవరం టిడిపి నాయకులు రాంబాబు అభినందించారు. విద్యతోపాటు వివిధ రంగాలలో ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించడంలో తమ విద్యాసంస్థ ఎప్పుడు ముందర వరుసలో ఉంటుందని కళాశాల చైర్మన్ మల్లిడీ అమ్మిరెడ్డి పేర్కొన్నారు. తమ విద్యార్థులు కార్పొరేట్ కళాశాలలకు దీటుగా విద్యతో పాటు అన్ని రంగాలలో ప్రతిభ చాటుతున్నారని కళాశాల చైర్మన్ అన్నారు. ఈ కార్యక్రమంలో లోల్ల సర్పంచ్ %ఎష్ట్ర%. జానకి రాంబాబు, ప్రిన్సిపాల్ సబ్బెళ్ల అచ్చిరెడ్డి , వి ఎస్ ఆర్ రూరల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం సతీష్ రెడ్డి,అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.


### అఖండ గోదావరి నది ప్రాంతం
## ప్రకృతి అందాలు, రమణీయం ఎంతో ఆహ్లాదకరంగా..

**జిల్లా కలెక్టర్ అర్ మహేష్‌కుమార్**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** అఖండ గోదా వరి నది ప్రాంతం ప్రకృతి అందా లు, రమణీయత మధ్య ఎంతో ఆహ్లాదకరంగా పర్యాటకులను కను విందు చేస్తోందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ తెలి పారు శనివారం స్థానిక మండల పరిధిలోని లొల్ల లాకులు వద్ద కోనసీమ సంక్రాంతి సంబరాలు పేరిట జనవరి 11, 12, 13 తేదీలలో నిర్వహించనున్న ఈతల పోటీలు, గాలిపటాల పోటీలు ముగ్గుల పోటీల సర్ ఆర్దర్ కాటన్ గోదావరి ట్రోఫీ కర్ర పత్రాన్ని ఆవిష్కరించి క్రీడా పోటీలను లాంఛనంగా జిల్లా కలెక్టర్ మరియు స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానందరావులు ప్రారంభించారు ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గోదా వరి ప్రాంత పచ్చదనం, మనసుకు ఆహ్లాదాన్ని కలి గించే గోదావరి నీటి సమ శీతోష్ణస్థితి పర్యాట కులను విశేషంగా ఆకట్టుకుంటుదన్నారు స్థానిక శాసనస భ్యులు ప్రత్యేక చొరవతో ఈ ప్రాంతం పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు అవకాశా లు మెండుగా ఉన్నాయనీ ఆ దిశగా ఈ ప్రాంతం పర్యాటకంగా విరాజిల్లనున్నదని ఆయన అభిలా షించారు సంక్రాంతి పండుగలకు తెలంగాణ ఇతర ప్రాంతాల నుండి పర్యాటకు లు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున జనవరి 11, 12, 13 తేదీలలో ఈ ప్రాంత విశి ష్టత కీర్తి ప్రతిష్టలను నలు మూలల వ్యాపింపజేసే దిశగా ఈతల పోటీలు గాలిపటాల పోటీలు ముగ్గుల పోటీలు కోనసీమ సంక్రాంతి సంబ రాలు సర్ ఆర్దర్ కాటన్ గోదావరి ట్రోఫీనీ అత్యంత వైభవోపేతంగా నిర్వహించడానికి సంకల్పించా మన్నారు. ఈ పోటీలలో గెలు పొందిన వారికి ఆకర్షణీయమైన బహు మతులు ప్రథమ ద్వితీయ తృతీయ శ్రేణులకు అందించనున్నట్లు ఆయన తెలిపారు. అయితే ఆయా రంగాలలో ఆసక్తి ఉన్న క్రీడా కారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసు కునేందుకు ముందుగా తమ తమ పేర్లు నమోదు చేయించు కోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వం తరఫున కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధికారి వారి సిబ్బంది పోలీస్ ఇరిగేషన్ మత్స్య, శాఖలు సమ న్వయంతో ఈ పోటీల నిర్వహణ ఉంటుందన్నా రు. అయితే లొల్ల లాకుల వద్ద పర్యాటకుల వసతి వాహనాల పార్కింగ్ తదితర సౌకర్యాలను కల్పించాలని ఆదేశించారు. ఇదొక అద్భుతమైన చక్కటి సదవకాశమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధికారి పి శ్రీకర్, ఆత్రే యపురం మండల అధి కారులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### గాయపడిన వ్యక్తిని
## ఆసుపత్రికి తరలించిన ఎమ్మెల్యే




**కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** తన కారులో దగ్గరుండి గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించిన సత్యానందరావు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. రావులపాలెం - బొబ్బర్లంక రహదారిలో మెర్లపాలెం వద్ద ద్విచక్ర వాహనంపై వెళు _న్న ఓ వ్యక్తిని అటుగా వెళ్తున్న కారు ఢీకొనడంతో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదాన్ని గమనించిన ఎమ్మెల్యే తన వాహ నాన్ని ఆపి గాయపడిన వ్యక్తిని పరామర్శించి ధైర్యం చెప్పి అండగా నిలిచారు. ప్రమాద బాధితుడిని తన వాహన శ్రేణిలోని కారులో ఎక్కించి హుటాహుటిన ఊబలంక ఆసుపత్రికి తరలించారు. ప్రమాద బాధితుడు ఉన్న కారు బయలుదేరిన అనంతరం ఊబలంక ప్రాథమిక ఆసుపత్రి వైద్యులతో ఫోన్ లో మాట్లాడి ప్రమాద వివరాలు తెలిపి గాయపడిన వ్యక్తికి తక్షణ వైద్యం అందించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి అండగా నిలబడి వైద్య చికిత్సకు దగ్గరుండి ఏర్పాట్లు చేయడంపై సత్యానందరావు ఉదార స్వభావానికి అందరూ అభినందించారు.



## కుర్చీ కోసమే కూటమి ప్రభుత్వం

**- ఎన్నికలు హామీలు నెరవేర్చడం కల - వైఎస్ జగన్ జన్మదిన వేడుకలో ఫైర్**
**- వైసిపి ఇన్చార్జ్ పిల్లి సూర్యప్రకాష్**



**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను, వాగ్దానాలను గాలికి వదిలేసిందని వైసిపి రామచంద్రపురం ఇన్చార్జ్ యువ నాయ కుడు పిల్లి సూర్య ప్రకాష్ అన్నారు.వైసిపి నేత సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో పట్టణ వైఎస్‌ఆర్సిపి కార్యాలయం నందు మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దే శించి మీడియా సమక్షంలో పిల్లి సూర్యప్రకాష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి,వైస్ చైర్మన్ కోలమూరు శివాజీ, రామచంద్రపురం ఎంపీపీ అంబటి భవాని,వైస్ ఎంపీపీ శాఖా బాబీ,వైసీపీ పట్టణ అధ్యక్షుడు గాదంశెట్టి శ్రీధర్,పెట్టా శ్రీనివాస రావు, పండు గోవిందరాజులు,ఇంత సంతోషం, పెంటపాటి శ్రీనివాసరావు, వాసంశెట్టి శ్యామ్, మున్సిపల్ కౌన్సిలర్లు నల్లా అంజమ్మ,కేతా శ్రీనివాసు,పోతంశెట్టి గోపాలకృష్ణ సూరంపూడి రాంబాబు,వైసీపీ నాయకులు కంచి సత్యానందం, పోలినాటి ప్రసాద్, యల్లమిల్లి సతీష్ కుమారి, ఎల్ఐసి మస్తాన్, పలువురు నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

## సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పలివెల సైన్స్ ఫేర్



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడి యం పలివెల స్కూల్ నందు ప్రిన్సిపాల్ సిస్టర్ మరియా ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులతో సైన్స్ ఫేర్ నిర్వహించారు క్లాస్ లా వారీగా విద్యార్థులు వాళ్ళ వాళ్ళ ప్రతిభను కనబరిచి సైన్స్ ఫేర్ కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులకు, ముఖ్య అతిధులకు వాటికోసం వివరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెయింట్ జాన్స్ తెలుగు మీడియం అమలాపురం కరెస్పాం డంట్ ఫాదర్ ఆరోగ్య సామి మరియు రిటైర్డ్ పిజికల్ సైన్స్ టీచర్ బసవ రాజు, మండల విద్యాశాఖ అధికారి ఎం. హరి ప్రసాద్, సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరెస్పాండంట్ సిస్టర్ అల్ఫోన్స మరియు సిస్టర్స్ ఉపాధ్యాయులు పాల్గున్నారు

## రాజోలులో వైయస్ జగన్ పుట్టినరోజు వేడుకలు

**ఘనంగా నిర్వహించిన మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు**



**రాజోలు నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రాజోలు నియోజకవర్గం, వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మాజీ మంత్రి గొల్ల పల్లి సూర్యారావు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అయన కేక్ కటింగ్ నిర్వహించి, దుప్పట్లు పంపిణీ చేశారు. అనంత రం గుబ్బలపాలెం, సఖినేటిపల్లి లంక, తాటిపా క, ములికిపెల్లి, పొన్నమండ, పంపన వారి గ్రూప్, అలాగే సఖినేటిపల్లి మండలం, రామేశ్వ రం, సఖినేటిపల్లి మార్కెట్ యార్డ్ సెంటర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకు లు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్:** అంబాజీపేట బస్టాండ్ వద్ద వున్న వై.ఎస్.అర్ విగ్రహం నందు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం మండల అధ్యక్షుడు విత్తనాల శేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వైకాపాశ్రేణులు ఘనంగా నిర్వహించా రు. తొలుత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరి దేవి నేలపూడి స్టలీన్, మందపాటి కిరణ్ కుమార్, ఎంపీపీ దోమ్మేటి వెంకటేశ్వరావు , పేరి కామేశ్వరావు, మట్టపర్తి శెట్టి, మైల అనందరావు, కోర్లపాటి కోటబాబు, పేరి శ్రీను, వుందుర్తి నాగబాబు, ముత్తబత్తుల ప్రశాంత్, సుధాబత్తుల రాము, చిల్లే ధనరాజు, దోమ్మేటి సత్యమోహన్, కుడిపూడి సత్తిబాబు, చిరుతపూడి సర్పంచ్ కోట బేబీరాణి, ఎంపీటీసీ కుసుమే వెంకటేష్, వానచర్ల దుర్గ పందు, అప్పన్న శ్రీను, పీకే రావు, గోసంగి బాబులు, దంగేటి సూర్యనారాయణ తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.



## భూ రీ సర్వే సమగ్రంగా నిర్వహించాలి

**తాళ్లరేవు ఎంపీపీ రాయుడు సునీత**

**తాళ్ళరేవు, విశ్వంవాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్లరేవు మండల పరిధి పటవల గ్రామంలో భూ సర్వే కార్యక్రమాన్ని సాలరీ ఎంపిపి రాయుడు సునీత లాంచనంగా ప్రారంభించారు. ఎంపీపీ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్త కుండా సర్వే డిపార్ట్మెంట్ అధికారులు భూముల రీసర్వ్ సమగ్రం గా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెను భూతి కామేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షులు కాశీశ్వరుడు, గ్రామ కమిటీ అధ్యక్షుడు బజన సత్తిబాబు, సర్వే అధికారులు పడవల గ్రామ నేతలు పాల్గొన్నారు.



## ట్రై కార్ ఛైర్మన్, సభ్యుడుని సన్మానించిన బిజెపి నాయకులు

**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి జిల్లా చింతూరు నందు శనివారం జరిగిన ఐటీడీఏ సమీక్ష సమావేశం కి హాజరు అయినా ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ బోర్డు చైర్మన్ బొరగాం శ్రీనివాసులు అలాగే సభ్యులు కూడా కృష్ణారావుకు బి.జె.పి నాయకులు చింతూరు లో శనివారం ఘన సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయ కులు పాయం వెంకయ్య, చింతూరు మండల బిజెపి అధ్యక్షులు వెంకటరమణారెడ్డి (చిట్టీ బాబు), కట్టమత్తయ్య, కట్టాం. ముత్తయ్య శ్యామల జోగారావు, ధర్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## 125 వారం సాయిప్రియ సేవా సమితి అన్నదానం




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా పిఠాపురం శాసనసభ నియోజకవర్గం కేంద్రం పిఠాపురంలోని పశువుల సంతలో రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ ఆస్పత్రుల్లోకి వచ్చి వెళ్లే రోగులకు, అలాగే బాటసారులకు నిర్వహించిన డొక్కా సీతమ్మ అన్నదా నం కార్యక్రమం ఈ శనివారం కూడా విజయవంతంగా జరిగింది. పిఠాపురం నియోజ కవర్గం గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, సాయిప్రియ ట్రేడర్స్ యజమాని, పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు తన సొంత సొమ్ములను వెచ్చించి ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్న పానీయ సదుపాయ కేంద్రం పేరుతో 125 వారాలుగా ప్రతీ శనివారం పశువుల సంత సందర్భంగా మధ్యాహ్నం పూట అన్నదానాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో ఈ శనివారం మధ్యాహ్నం కూడా 11 గంటల నుంచి 1.30 గంటల మధ్య మొత్తం 725 మందికి అన్నదానం చేసారు. ఈ డొక్కా సీతమ్మ అన్న పానీయ సదుపాయ కేంద్రంలో ఆహార వడ్డనలో స్వచ్ఛందంగా సేవలను అందించిన పిఠాపురం నగర జనసేన నాయకులు అల్లంకిషోర్, మేడిబోయిన హరికృష్ణ, కీర్తి చిన్నా, జ్యోతుల నాని, విప్పర్తి శ్రీనులను జ్యోతుల శ్రీనివాసు అభినం దించారు. ఈ అన్న సదుపాయ కేంద్రం ఆశయానికి అనుగుణంగా అర్హులు అందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాడు నియోజక వర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని సాయిప్రియ సేవా సమితి ప్రధాన కార్యాలయం శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో పిలుపును నిచ్చింది.

## ఆంధ్రప్రదేశ్‌లో మన మార్క్ సేవాభివృద్ధి కనిపించాలి

**- ఢిల్లీ పురస్కార గ్రహీత శ్రీనివాసును సన్మానించిన సాయి ప్రియా సేవా సమితి**

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా పత్తిపాడు నియోజకవర్గం రౌతులపూడి కేంద్రంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో ఓం ఫౌండేషన్ చేస్తున్న అనేక సామాజిక సేవా కార్యక్రమాలను న్యూఢిల్లీలోని భారతీయ దళిత సాహిత్య అకాడమీ గుర్తించింది. ఫలితంగా ఓం ఫౌండేషన్ అధ్యక్షుడు సుర్ల శ్రీనివా సుకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ 2024 అవార్డు ను బహూకరించి, ఘన ఘనంగా పౌర సత్కారాన్ని నిర్వహించింది. అకాడమీ కార్యాలయంలో ఈ నెల 8,9 తేదీల్లో నిర్వహించిన దళిత రచయితల 40 వ సమావేశంలో సుర్ల శ్రీనివాసుకు అకా డమీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎస్.పి.సుమనాక్షర్ చేతుల మీదుగా ఈ అత్యుత్తమ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకుని శంఖవరం మండలం కత్తిపూడిలోని సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాస్ కూడా తమ సాయిప్రియ సేవా సమితి తరపున సుర్ల శ్రీనివాసును ఘనంగా సన్మానించారు. పురస్కార గ్రహీత సుర్ల శ్రీనివాసుకు రౌతులపూడి లోని ఓం ఫౌండేషన్ కార్యాలయంలో శనివారం ఉదయం జ్యోతుల శ్రీనివాసు, ఆయన అనుచర బృందం, సాయి ప్రియా సేవా సమితి సిబ్బంది, స్థానిక పౌరులు సంయుక్తంగా ఘన పౌర సన్మానాన్ని నిర్వహించారు. సుర్ల శ్రీనివాస్ కు శాలువాను కప్పి, పూల చెండు ను, జ్ఞాపికను బహూకరించి, సత్కరించారు. ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఓం ఫౌండేషన్ ద్వారా సుర్ల శ్రీనివాస్ చేస్తున్న పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు భినందనీయం, నేటి యువతకి ఆదర్శం అన్నారు. సుర్ల శ్రీనివాస్ తన సేవా కార్యక్రమాలతో పురస్కారం అందుకున్న నేపథ్యంలో ఆయన గ్రామీణ పేద ప్రజలకు మరింతగా సేవా చేయాలని ప్రోత్సాహిస్తూ, మండల అభివృద్ధికి ప్రోత్సాహకరంగా ఉంటారనే ఉద్దేశ్యంతోనే శ్రీనివాస్ ను సన్మినిస్తూ అభినందిస్తున్నాం అన్నారు. అభివృద్ధిలో ఎంతో వెనుక బడిన మన రౌతులపూడి



మండలం వంటి ప్రాంతాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్ళడానికి సుర్ల శ్రీనివాస్ వంటి యువకులు చేయాల్సిన కృషి ఎంతో ఉంది అన్నారు. అనేక మంది యువకులు అత్యంత ఉత్సాహంతో నడుం బిగించి సేవా కార్యక్రమాల ద్వారా కృషి చేస్తే ఈ మండలం మరింత అభివృద్ధి చెందుతుందని జ్యోతుల శ్రీనివాసు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సుర్ల శ్రీనివాస్ మాదిరిగానే సామాజిక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలతో ప్రాంతం, పేద ప్రజల అభివృద్ధికి కృషి చేస్తున్న మిగతా యువ స్వచ్ఛంద సేవాకర్తలను సుర్ల శ్రీనివాస్ తనతో కలుపుకుని, సమన్వయం చేసుకుని అభివృద్ధి చేస్తూ యావత్ ఆంధ్ర ప్రదేశ్ లోనే మన మార్క్ అభివృద్ధిని చూపించాలని ఢిల్లీ పురస్కార గ్రహీత సుర్ల శ్రీనివాస్ కు సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాస్ సూచించారు. యువకు లు సత్ప్రవర్తన కల్గి, మనం ఉన్న ప్రాంతానికి స్వచ్ఛందంగా సంఘసేవ చేయడానికి ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని సభికులకు జ్యోతుల శ్రీనివాసు పిలుపును ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాదాసు దొంగబాబు, గాది రాజబాబు, రాసంశెట్టి అర్జున్, కొరుప్రోలు రమేష్, కొరుప్రోలు సత్తిబాబు, సకినాల లచ్చబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల (బాలికల) ఆత్మరక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్‌లో ఉచిత శిక్షణ



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సేవాస్ఫూర్తితో, జిల్లా కలెక్టర్ ఆశయాలను ముందుకు తీసుకెళుతూ, స్థానిక శాసనసభ్యులు, స్థానిక పార్లమెంటు సభ్యుల సహకారంతో మల్లాడి రామారావు మెమొరియల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మల్లాడి రాజేంద్ర ఆధ్వ ర్యంలో ప్రభుత్వ బాలికల పాఠశాలల్లో మార్షల్ ఆర్ట్స్, టైక్వాండో ఉచిత శిక్షణ అందిస్తున్నారు. కాకినాడ జగన్నాధపురం చర్చిస్క్వేర్ సెంటర్లోని బచ్చురామం బాలికోన్నత పాఠశాలనందు శనివారం శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉభయ గోదావరి జిల్లాల మార్షల్ఆర్ట్స్ అధ్యక్షుడు రాయుడు శ్రీనివాస రావు మాట్లాడుతూ నేడు సంఘంలో ఎదురవుతున్న సమస్యలపై ప్రతీ బాలిక తమను తాము రక్షించుకునేందుకు మార్షల్ఆర్ట్స్ శిక్షణ పొందాలని కోరారు. ఈ శిక్షణ పొందడంద్వార వారు శక్తి వంతులుగా మారడమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని పొంద వచ్చని తెలిపారు. పాఠశాల ఇన్చార్జ్ ప్రధానో పాధ్యాయురాలు ఎన్.వి.సరోజినిదేవి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులకు మల్లాడి రామారావు చారిటబుల్ ట్రస్టుద్వారా మార్షల్ఆర్ట్స్ ఉచిత శిక్షణ అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టుసభ్యులు, జనసైనికులు వీర దుర్గాప్రసాద్, భాస్కర్, అశోక్, నాగేంద్ర, సాయికుమార్, సూర్య, యశ్వంత్, వీరపండు, కోటేశ్వరరావు, మురళీ, రామకృష్ణ, శ్రీవర్ష తదితరులు పాల్గొన్నారు.

## సహిత విద్యా కార్యక్రమాలు అమలుపై ఎంఈవోలకు అవగాహన

**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** సమగ్ర శిక్షా, కాకినాడ ఆధ్వర్యంలో జిల్లా పనిచేస్తున్న అందరు మండల విద్యాశాఖాదికాల కు సహిత విద్యా కార్యక్రమాలు మీద ఒక్కరోజు అవగాహనా కార్యక్రమం జిల్లా విధాన గౌతమి కాన్ఫరెన్స్ హాల్, కలెక్టరేట్, కాకినాడ నందు శనివారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్ర మంలో రీజినల్ జాయింట్ డైరెక్టర్ నాగమణి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్జేడీ నాగమణి మాట్లాడుతూ జిల్లాలో విద్య నభ్యాసిస్తున్న దివ్యాంగ విద్యార్థిని విద్యార్థులకు సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో అమలు చేయబడు తున్న వివిధ కార్యక్రమాలు గురించి, ప్రాధమి కోన్నత పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్స్ స్పెషల్ ఎడ్యుకేషన్ యొక్క భాధ్యతలు మరియు వారి యొక్క అకాడమిక్ క్యాలెండరు ప్రకారం పీరియడ్ ప్రణాలికను ఏవిధంగా అమలు చేయాలి, అదేవిధంగా భవిత కేంద్రాల లో రిసోర్స్ పర్సన్స్ యొక్క విధులు మరియు భవిత కేంద్రాన్ని తనిఖీ చేసేటప్పుడు మండల విద్యాశాఖాధికారులు ఏయే అంశాలను పరిశీలన చేయాలి మొదలైన అంశాలను వివరించారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో సహిత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు అన్ని సౌకర్యా లు అందించే విధంగా కృషి చేయాలని ఎంఈఓ లకు ఆమె సూచించారు. ఐ ఈ కోఆర్డినేటర్ చామంతి నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలోని 21 భవిత కేంద్రాల ద్వారా ఐఇఆర్పిలు దివ్యాంగ





విద్యార్థులకు సేవలు సమర్ధవంతంగా అందించే విధంగా ఎంఈఓ లు పర్యవేక్షించాలన్నారు మండలాల పరిధిలో దివ్యాంగ చిన్నారులను గుర్తించి వారిని పాఠశాలలను నమోదుకు ఎంఈఓ లు కీలకపాత్ర పోషించాలన్నారు.సహిత విద్య రాష్ట్ర కన్సల్టెంట్ డా.వై. నరసింహ మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు అమలు చేస్తున్న వివిధ సహిత విద్యా కార్యక్రమాల అమలు తీరును వివరించారు. ఈ కార్యక్రమం లో ఏ స్ ఓ జోగి రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలను యూడీఐఎస్ఈలో ఏవిధంగా నమోదు చేయాలి అనే అంశాన్ని క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా కార్యక్రమంలో బడి బయట పిల్లల నమోదు మరియు వారికి ఏయే కార్యక్రమాలు సమగ్ర శిక్షలో అమలు చేయబడుతున్నాయో హరి కృష్ణ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లో పని చేస్తున్న అన్ని మండల విద్యాశాఖాది ,కారులు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వ నమోదులో కాకినాడ రూరల్ రికార్డ్

- 50 వేల తెదేపా సభ్యత్వాలు నమోదు..
- రిఫరల్ సభ్యత్వలలో రాష్టంలో 3వ స్థానం..
- కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే 'పిల్లి'

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ రూరల్ నియోజక వర్గం లో 50వేలకు పైగా సభ్యత్వాలు నమోదు చేసి



జిల్లాలోనే ప్రధమ స్థానంలో నిలిచిందని కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. వలసపాకలలోని తమ నివాసం వద్ద ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి,మాజీ ఎమ్మెల్యే అనంత లక్ష్మి లు మాట్లాడుతూ...ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై సుమారు 38 వేలకు పైగా నూతన సభ్యత్వాలు నమోదు చేసుకున్నారని తెలిపారు. వ్యక్తిగతంగా రిఫరల్ ఐడి ద్వారా 17వేలకు పైగా సభ్యత్వ నమోదు చేయడం ద్వారా రాష్టంలోనే 3వ స్థానంలో నిలిచామని తెలిపారు. రాజ్యసభ సభ్యులుగా నియమితులై ప్రమాణ స్వీకారం చేసి తొలిసారి కాకినాడకు విచేస్తున్న సాన సతీష్‌కు ఘనంగా స్వాగతం పలికెందుకు సర్పవరం ఎన్టీఆర్ కూడలి వద్ద తమ శ్రేణులతో ఏర్పాట్లు చేశామని, నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు జనసందోహంతో సాన సతీష్‌కు స్వాగతం పలికెందుకు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు అండగా.. వ్యవసాయానికి తోడుగా విజయ వాహిని చారిటబుల్ ట్రస్ట్

**రాజవొమ్మంగి, విశ్వం వాయిస్ న్యూస్:** రాజవొమ్మంగి మండలం కొండపల్లి గ్రామంలో విజయవాహిని ఛారిటబుల్ ఫౌండేషన్ (టాటా ట్రస్టు) మరియు వ్యవసాయ పరిశోధనా స్థానం, యలమంచిలి కలిసి సంయుక్తంగా కొండపల్లి గ్రామంలో నువ్వుల సాగులో మేలైన యాజ మాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతుల ను ఉద్దేశించి వ్యవసాయ సాంకేతిక నిపుణులు డాక్టర్ కొన్ని అప్పలరాజు & శాస్త్రవేత్త డాక్టర్ ఎ. శిరీష మాట్లాడుతూ నువ్వుల సాగులో యాజ మాన్య పద్ధతులు, అధిక దిగుబడికి తీసుకోవా ల్సిన జాగ్రత్తలు, చీడ పీడల యాజమాన్యం, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు వివరించటం



జరిగింది.అలాగే అధిక దిగుబడి నిచ్చే నువ్వుల విత్తనాలు, ట్రైకోడెర్మా సుడోమోనాస్ జీవ నియంత్రణ కారకాలను కూడా రైతులకు అందించడం జరిగింది. శిక్షణ కార్యక్రమంలో విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ సభ్యు లు, ప్రకృతి వ్యవసాయం సభ్యులు, కొండపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రిని బర్తరఫ్ చేయాలి

**- బిఎస్ఐ సొసైటీ ఆధ్వర్యంలో నిరసన**

**తాళ్ళరేవు, విశ్వంవాయిస్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అవమానించిన కేంద్ర మంత్రి అమిత్యాలు కేంద్ర మంత్రి మండలి నుండి బర్తరఫ్ చేయాలని కాలరేవు మండలం బి ఎస్ ఎస్ సొసైటీ ఆధ్వర్యంలో బిఎస్ఐ మండల అధ్యక్షుడు విడిపోయిన నాగేంద్రరావు, ఉపాధ్య క్షుడు కూరాటి రామారావు డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ భారతదేశం అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ద్వారా దేశ పరిపాలనసాగుతుందని, అటువంటి మహ నీయుని సభలో అవమానకరంగా మాట్లాడటం కేంద్ర హెూం మంత్రి యొక్క కుల అహంకారం బయటపడిందని ఆయనను వెంటనే కేంద్ర మంత్రి పదవి నుండి తప్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసనలు బిఎస్ఐ నాయ కులు సభ్యులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో జగనన్న జన్మదిన వేడుకలు

**అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం**

**రాజవొమ్మంగి, విశ్వం వాయిస్ న్యూస్:** రాజవమ్మంగి మండల ఏజెన్సీ ప్రాంతమైన రాజవొమ్మంగి గ్రామం స్థానిక గాంధీ బొమ్మ సెంటర్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్సీ అనంత బాబు మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆదేశాల మేరకు స్థానిక గాంధీ బొమ్మ సెంటర్లో ఈరోజు పుట్టినరోజువేడుకలు అంగరంగ వైభవంగా జరిపారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి రామకృష్ణ జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్ రాజు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదల పాలిట. బడుగు



బలహీన వర్గాలకు చేయూతనిచ్చి సంక్షేమ పథకాలు మరి ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో చేశారు. ఈవీఎంలు తో మోసం చేశారు తప్ప పేద ప్రజలు మాత్రం ఇప్పటికీ జగన్మోహన్ రెడ్డి అండగా తోడుగా ఉన్నారు అని కొనియాడారు. స్థానిక గాంధీ బొమ్మ సెంటర్లో కేక్ కటింగ్ చేసుకుని గవర్నమెంట్ ఆసుపత్రికి వెళ్లి రోగులకు పండ్లు రొట్లు అందజేశారు ఈ కార్యక్రమంలో కుశరాజు. సర్పంచ్ మురళీకృష్ణ ఎంపీటీసీ గంగాదుర్గ సర్పంచ్. సత్యవతి, కనిగిరి దుర్గాప్రసాద్. శాంతికుమారి, సురేష్ పరంజ్యోతి రాజు ముసలయ్య సత్తిబాబు లక్ష్మి రాణి మహేశ్వరి కార్య కర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ విజయ దుర్గా మాత ఆలయంలో మహా పడి పూజ

**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం కేంద్రంలోని శ్రీ విజయ దుర్గామాత దేవాలయం లో మహా పడిపూజ జరిగినది. ఈ మహా పడి పూజలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పూజలో జరిగిన భజన కార్యక్రమంలో భక్తులుకు అమ్మవారి పూనకాలతో కోలాహలంగా భజన కార్యక్రమం సాగింది. 11 ఏళ్లలోపు ఆడ పిల్లలకు కూడా అమ్మవారి పూనకాలతో భజన కార్యక్రమం ఎంతో భక్తి భావనతో నడిచింది. పడిపూజ అనంతరం వచ్చిన దాదాపుగా 200 మంది భక్తులకు భవానీలకు ఆలయ నిర్వహ కులు శాఖ వెంకట్రావు భవాని అల్పాహారం ఏర్పాటు చేశారు. అల్పాహారం తర్వాత అమ్మవారికి అలంకరించిన పట్టు చీరను



వేలంపాట నిర్వహించారు. కూనవరం గ్రామ స్తులు చవ్వాకుల శేఖర్ ఈ వేలంపాటలోను అమ్మవారి పట్టు చీరను 10000 రూపాయలకి వేలంపాటలో పాల్గొని చీరను దక్కించుకున్నారు. ఇంత అద్భుతంగా జరిగిన మహా పడిపూజకు గ్రామస్తులు, భవానీలు, స్వాములు హర్షం వ్యక్తం చేశారు.



## చిట్టి బాబాజీ ఆశ్రమంలో ఏనుగు (లీల) మృతి పై
# పెందుర్తి అభిరామ్ సంతాపం

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:**
తూర్పుగోదావరిజిల్లా సీతానగరం మండలం రాపాక పంచాయతీ శ్రీరామనగరం చిట్టి బాబాజీ ఆశ్రమంలో ఏనుగు(లీల) మృతి చెందినట్లు ఆశ్రమ వర్గాలు తెలిపాయి. విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి కార్యక్రమాల కో ఆర్డినేటర్ (మినిస్టర్) పెందుర్తి వెంకటేష్ తనయుడు పెందుర్తి అభిరామ్ సద్గురు చిట్టి బాబాజీ ఆశ్రమానికి చేరుకుని ఏనుగు (లీల) మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఏనుగు మృతి పట్ల వివిధ శాఖల అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమ ప్రతినిధి జగ్గుబాబును కలిసి సానుభూతి తెలిపారు.

## పాస్టర్ జయరాజ్ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న టి. కె. విశ్వేశ్వర్ రెడ్డి, మార్టిన్ లూథర్- పేదలకు చీరలు పంపిణి



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం బొబ్బిలంకలో పాస్టర్ జయరాజ్ ఆధ్వర్యంలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. తూర్పుగోదావరి జిల్లా డీసీసీ ప్రెసిడెంట్ అధ్యక్షులు డా.టి.కె. విశ్వేశ్వరరెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ మార్టిన్ లూథర్,సిటీ వైస్ ప్రెసిడెంట్ పట్నాల శ్రీనివాస్ ఈ క్రిస్మస్ వేడుకలో పాల్గొన్నారు. వీరి చేతుల మీదుగా పేదలకు నూతన వస్త్రాలు అందజేసారు.
ఈ వేడుకలో సీతానగరం మండలానికి చెందిన పాస్టర్లు,సేవకులు, సంఘ పెద్దలు, స్థానిక సంఘ సభ్యులు, యవనస్తులు పాల్గొన్నారు.



## ఏకగ్రీవంగా ఎన్నికైన పీసా కమిటీ ఉపాధ్యక్షుడు
# తెల్లం చెల్లన్న దొర(శేఖర్)
## - కార్యదర్శి కొమరం శివ ప్రసాద్ దొర



**దేవీ పట్నం, విశ్వం వాయిస్ న్యూస్:**
ఈ సందర్భంగా ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్,డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం,మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ దేవీపట్నం ఎన్నికల అధికారి ఎం.ఈ.ఓ శీర్షం బాలు దొర,దేవారం గ్రామ పంచాయితీ సర్పంచ్ తుర్రం రమా దేవీ,శరభ వరం,దేవారం పంచాయితీ సెక్రటరీ లోవ బాబు అధ్యక్షన పీసా గ్రామ సభ ఎన్నికలు నిర్వహించటం జరిగింది.దేవారం గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా పీసా గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడుగా తెల్లం చెల్లన్న దొర (శేఖర్) కార్యదర్శిగా కొమరం శివ ప్రసాద్ దొర ను ఎన్నుకోవటం జరిగిందన్నారు.ఈ పీసా గ్రామ సభ ఎన్నికలకు ఓటు హక్కు కల్గిన స్త్రీలు, పురుషులు 269 మంది పాల్గొన్నరన్నారు. ఈ కార్యక్రమంలో శరభ వరం,దేవారం,ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర,వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ కళ్యాణ్,డిజిటల్ అసిస్టెంట్ గణేష్,మహిళ పోలీసు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఊరు వాడ ఘనంగా జగనన్న జన్మదిన సంబరాలు


- మానవీయ దృక్పథంలో పాలన సాగించిన జగనన్న
- డాక్టర్ గూడూరి కార్యాలయంలో ఘనంగా మాజీ సిఎం జగన్ జన్మదిన వేడుకలు
- జిల్లా వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు...
- రాజమండ్రి సంహిత కన్వెన్షన్లో జక్కంపూడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం
- రక్తదానం చేసిన మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, చందన నాగేశ్వర్





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
విలువలకు పెద్ద పీఠం వేసి జగనన్న రాష్ట్రంలో మానవీయ దృక్పథంతో పాలన సాగించారని జిల్లా అధ్యక్షులు వేణు,మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా,పార్లమెంటరీ నియోజక వర్గ ఇంచార్జ్ గూడూరు శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం నాడు రాజమహేంద్రవరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ గూడూరు శ్రీనివాస్ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ,మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా,గ్రీన్ అండ్ క్లీనరీ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వ రరావు,మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్య ప్రకాశ రావు హాజరయ్యారు. అనంతరం రాజమహేంద్రవరం సంహిత కన్వెన్షన్ హాల్ నందు జక్కంపూడి రామ్మోహన్ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు వేణు, పార్లమెంటరీ నియోజక వర్గ ఇన్చార్జ్ గూడూరి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు..ఈ రక్తదాన శిబిరం కార్యక్రమంలో యువజన రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు జక్కంపూడి రాజా మరియు గ్రీన్ అండ్ క్లీనరీ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వరరావులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ వాజి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఒక ఆశయంతో ఏర్పాటు చేశారని తెలిపారు. పేదరికం ని తొలగించి పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యను అందించేందుకే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసినట్లు వివరించారు.సుదీర్ఘ పాదయాత్ర చేసి అధికార ప్రతిపక్షాలతో ఇబ్బందులు, కేసులు ఎదుర్కొని పార్టీని అధికారంలోకి తీసుకువచ్చా రని వివరించారు. వినుత్నమైన పథకాలు అమలుచేసి,దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా లబ్ధిదారుడికి క్షేమపదకాలు అందించిన మొట్ట మొదటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. రాష్ట్రంలో ఓటమి చెందినప్పటికీ నాయకుడి పట్ల ప్రజలలో నమ్మకం పోలేదని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు తూర్పుగోదావరి జిల్లాలో అనేక చోట్ల జరుగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమం లో భాగంగా రక్తదానం,వస్త్ర దానం,తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభిమాన నాయకుడు వై.యస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నా మని తెలిపారు.వైయస్సార్ ఆశయాలు ముందుకు తీసుకువెళ్లిందుకే జగన్ రాజకీయాల్లోకి వచ్చారని ప్రతి అడుగు పేదవారి ఉన్నత స్థాయికి తీసుకెళ్లి ఎందుకే కృషి చేశారని అన్నారు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆయురారోగ్యాలతో సమర్థవంతంగా పాలించేందుకు శక్తినివ్వాలని ఆకాంక్షించారు. గడిచిన ఆరునెలల కాలంగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఉత్సాహవంతంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. రాజమహేంద్రవరం పార్లమెంట్ ఇన్చార్జి డాక్టర్ గూడూరు శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయు రారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా ఉండి రాబోయే రోజుల్లో విజయం సాధిస్తారని వివరించారు. వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన పురస్కరించుకుని జక్కంపూడి రామ్మోహన్ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజానగరం నియోజక వర్గ వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.
ఈ సేవా కార్యక్రమాలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి గూడూరు శ్రీనివాస్ తో కలిసి మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పలు విభాగాల నాయకులు పాల్గొన్నారు.


# సుజన్ కుమార్ ని అభినందించిన పార్టీ నాయకులు



**అత్తిలి, విశ్వంవాయిస్ న్యూస్:**
వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగ విభాగం పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన బుడితి సుజన్ కుమార్ ను పార్టీ నాయకులు పూలమాలలుతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని,అధికారమే లక్ష్యంగా అందరూ కష్టపడి పనిచేసి మరోసారి ప్రజాసంక్షేమ పాలన అందించేందుకు కృషి చేయాలని కోరారు.సుజన్ కుమార్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో దివ్యాంగ విభాగం జిల్లా అధ్యక్షులు నియమించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వర రావుకి మరియు పార్టీ నాయకులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అత్తిలి మండల అధ్యక్షులు పైబోయిన సత్యన్నారాయణ, మాజీ ఏయంసి ఛైర్మన్ బుద్ధరాతి భరణి ప్రసాద్, ఇంఛార్జి ఎంపీపీ సుంకర నాగేశ్వరరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కోరుకొల్లు వెంకట్రావు, బిసి సెల్ అధ్యక్షులు రంభ సూరిబాబు,కంకటాల సతీష్, గారపాటి నాగరాజు, సబ్బితి రాజేష్, రాయుడు ధర్మారావు,తానుకొండ దావీదు, ఇల్లూరి సంపదరావు, ఉడుమూడి ప్రసాద్, పోలినాటి సూర్యచంద్ర రావు,గర్నిపూడి సర్వేశ్వరరావు,పంపన బుజ్జి,కొల్లి చిన్ని, బొండాడ ప్రవీణ్ కుమార్ తదితరులు అభినందించారు.

## యువత సైబర్ నేరాలు, ఆన్లైన్ అరెస్టుల పట్ల
# అప్రమత్తంగా ఉండండి

- ఎస్పీ డి నరసింహ కిషోర్
- గంజాయి నియంత్రణకు రెండు చెక్పోస్టులు



**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:**
యువత అత్యాశకు పోయి ఆన్లైన్ మోసాలు సైబర్ అరెస్టుల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ అన్నారు. శనివారం ఆయన కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వార్షిక తనిఖీలులో భాగంగా కోరుకొండ పోలీస్ స్టేషన్కు సందర్శించి పలు రికార్డులను పరిశీలించి, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. అనంతరం పాత్రికలతో మాట్లాడుతూ ఏజెన్సీ నుండి గోకవరం, కోరుకొండ మీదుగా యువత మోటర్ బైక్ లపై గంజాయి ఎక్కువగా రవాణా చేస్తున్న తమ దృష్టికి వచ్చిందని, గోకవరం బూరుపూడి గేటు వద్ద రెండు చెక్పోస్ట్ లు ఏర్పాటు చేయడంతో ఆర్టీసీ బస్సులలోను తనిఖీలు నిర్వహిస్తామన్నారు. యువత గంజాయి, లిక్కర్ వంటి మత్తుపానియాలకు బానిసై బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దు అన్నారు. సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు,గుండాట వంటి అసంఘి కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.నేరాలు అరికట్టేందుకు స్టేషన్ పరిధిలో ప్రస్తుతం 10 సీసీ కెమెరాలు పనిచేస్తు న్నాయని, త్వరలో మరో 50 కెమెరాలు పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల పోలీస్ సిబ్బంది గౌరవంగా మెలగాలన్నారు. కోరుకొండ మెయిన్ రోడ్డుపై ట్రాఫిక్ నివారణకు చర్యలు తీసుకుంటా మన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిఎస్పి జి దేవకుమార్, ఇన్స్పెక్టర్ వై సత్య కిషోర్, ఎస్సై శ్యాంసుందర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## "మోస్ట్ అడ్మైర్డ్ అకడమిక్ అడ్వైజర్"
# అవార్డు పొందిన వెంకట రమేష్





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
శ్రీకాకుళానికి చెందిన పి. వెంకట రమేష్కి ఆసియా టుడే మీడియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతిష్టాత్మకమైన "మోస్ట్ అడ్మైర్డ్ అకడమిక్ అడ్వైజర్" అవార్డును ప్రదానం చేసింది. డిసెంబర్ 21వ తేదీన హైదరాబాద్లోని తాజ్ డెక్కన్లో జరిగిన ప్రైడ్ ఆఫ్ నేషన్ అవార్డ్స్ 2024 వేడుకలో ఈ అవార్డును అందించారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఈ అవార్డును అందజేశారు.
ఈ వేడుకకు బిజెపి తెలంగాణ అధ్యక్షుడు, ఎంపి బంగారు లక్ష్మణ్, ఎంపి ఈటెల రాజేందర్, ఎంపి రఘునందన్ రావుతో సహా పలువురు ప్రముఖులు హాజర య్యారు. వెంకట రమేష్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో సహా ఆరు రాష్ట్రా లలో వివిధ ఇంజనీరింగ్ కళాశాలల్లో విశ్వసనీయ విద్యా సలహాదారుగా తన పాత్ర ద్వారా విద్యా రంగానికి గణనీయమైన కృషి చేసారు. అతని పని విద్యార్థులు, అధ్యాపకులు, సంస్థలపై తీవ్ర ప్రభావం చూపింది. అతనికి గుర్తింపు తీసుకు వచ్చింది. ఆసియా టుడే మీడియా ప్రైవేట్ లిమిటెడ్ అందించిన గౌరవ ప్రద మైన అవార్డు, అకడమిక్ ల్యాండ్స్కేప్పై అతని తిరుగులేని నిబద్ధత, అంకిత భావం, పరివర్తన ప్రభావాన్ని హైలైట్ చేస్తుంది.
ఇది అతనిని విద్యా నైపుణ్యంలో నిజమైన నాయకుడిగా గౌరవిస్తుంది, విద్యా రంగంలో మార్గ దర్శకత్వం, ప్రేరణగా అతని వారస త్వాన్ని మరింత సుస్థిరం చేస్తుంది. తన వృత్తి పరమైన విజయాలతో పాటు రమేష్ మన్యం జిల్లాలో మూడు గ్రామాలను దత్తత తీసుకున్నారు. ఏభై మందికి విద్యను అందించడంలో సహాయం చేస్తున్నారు.

## శ్రీరామ నగరంచిట్టి బాబాజీ ఆశ్రమంలో
# ఏనుగు (లీల) మృతి పై సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే బత్తుల



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:**
లిసీతానగరం మండలం రాపాక పంచాయతీ శ్రీరామనగరం చిట్టి బాబాజీ ఆశ్రమంలో ఏనుగు(లీల) మృతి చెందినట్లు ఆశ్రమ వర్గాలు తెలిపాయి. ఈ విషయం చుట్టుపక్కల ప్రాంతాల్లో తెలివడంతో ఆశ్రమమంతా జన సంద్రమైంది. ఆశ్రమంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.విషయం తెలుసుకున్న రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సద్గురు చిట్టి బాబాజీ ఆశ్రమానికి చేరుకుని ఏనుగు (లీల) మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఏనుగు మృతి పట్ల వివిధ శాఖల అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమ ప్రతినిధి జగ్గుబాబును కలిసి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందరూ సంతోషంగా ఉండే మార్గం "ధ్యానం"

## చక్కని విలువలతో కూడిన జ్ఞానాన్ని ధ్యానంతో నేర్చుకోవచ్చు- ఘనంగా ఆదిత్య కళాశాలలో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
స్థానిక ఆదిత్య ఉభయ డిగ్రీ కళాశాలలు ,బిజినెస్ స్కూల్లో శనివారం ఉదయం అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం సందర్భంగా 200 మంది ఎన్.ఎస్.ఎస్ ,యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు ,బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ధ్యాన కార్యక్రమాన్ని రెండుచోట్లా నిర్వహించారు. ఐక్యరాజ్యసమితి దీనిని గుర్తించిన సందర్భంగా ఈ కార్యక్రమంలో 192 దేశాలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి ప్రిన్సిపాల్ ఎం రామకృష్ణ సవితాల చక్ర భాస్కరరావు (అక్షరకోటి గాయత్రి పీఠం నిర్మాణకర్త) బ్రహ్మకుమారీస్ కు చెందిన అరుణ, పార్వతి తదితరులు,అనేకమంది సభ్యులు ఈ కార్యక్రమానికి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ కు చెందిన పార్వతి మాట్లాడుతూ మానసిక ప్రశాంతతకు లక్ష్యసాధనకు బాహ్య అంత: సౌందర్యానికి, ఆరోగ్యానికి ధ్యానం ఎంతో అవసరమని,చక్కని విలువలతో కూడిన జ్ఞానాన్ని ,ధ్యానం ద్వారా నేర్చుకోవచ్చని తెలియజేశారు. అరుణ మాట్లాడుతూ ధ్యానం వలన సాధించలేనిది ఏమీ లేదని అది ఆచరించిన వారికి దానిలోని లాభాలు తెలుస్తాయని ఈ ప్రపంచంలో ఎందరో ఒత్తిడికి గురవుతున్నారని మానసిక శక్తిని భౌతికమైన శక్తిని సంపాదించడా నికి ధ్యానం ఒకటే మార్గమని నేటి యువత ఎన్నో అకృత్యాలకు విలువలు లేని జీవితాలకు అలవాటు పడుతున్నారని అవన్నీ పోయి అందరూ సంతోషంగా ఉండే మార్గంధ్యానం అని ఆమె సందర్భంగా తెలియజేశారు. డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి మాట్లాడుతూ తను చిన్నప్పటినుండి ధ్యానం చేసేవాడినని ఏపీజే అబ్దుల్ కలాం కూడా ఒక లక్ష్యాన్ని పెట్టుకుని తన కలలను సాకారం చేసుకున్నారని సముద్రపు ఇసుకనే పలకగా మార్చుకుని అక్షరాలు రాసే వారిని అవి అలల తో దాని చెరిపే పని లేకుండా భగవంతుడు శ్రమను దూరం చేశాడని చెప్పారు. అతి పేద కుటుంబంలో పుట్టి పక్షిని చూసి పెద్దయ్యాక తాను కూడా ఆకాశానికి ఎగిరే యంత్రాు కనిపెట్టాలని అనుకుని ఎందరో ఎగతాళి చేసిననూ క్షిపణి ని కనిపెట్టి తన కలలను సహకారం చేసుకోవాలని చెప్పారని తెలియజేశారు. జీవితంలో తాము వృత్తిని నమ్ముకున్న వాళ్ళలో తనకు అబ్దుల్ కలాం అక్కినేని నాగేశ్వరరావు చాలా గౌరవనీయమైన వ్యక్తులను వారు చనిపోయే వరకు తమ వృత్తిని కొనసాగించారని అబ్దుల్ కలాం పాఠాలు చెబుతూ మరణించాడని అక్కినేని నాగేశ్వరరావు క్యాన్సర్ వచ్చిన నటిస్తూనే చివరి వరకు జీవితం గడిపాడని శ్రీ గంగిరెడ్డి తెలియజేశారు. రాష్ట్రపతి కాకుండానే భారతరత్న స్థాపించిన అబ్దుల్ కలాం చిరస్మరణీయుడు అని చెప్పారు. సవితాల చక్ర భాస్కరరావు మాట్లాడుతూ తాను అతి పేద కుటుంబం నుండి వచ్చినా ఎంతో కష్టపడి చదువుకుని డబ్బు సంపాదించి తన సర్వస్వం గాయత్రి దేవాలయానికి అంకితం చేసి ప్రజలందరికీ ఉపయోగపడే పని చేశానని తెలియజేశారు. గాయత్రి మహాశక్తి వంతమైన దేవతని, ప్రజలను చల్లగా చూస్తుందని, విద్యార్థులందరూ దర్శించి తీరవలసినదని ఒక కార్యక్రమం మీరందరూ సహకారంతో చేయగలనని చెప్పారు. ఈ సందర్భంగా వారు డాక్టర్ జి.వి.ఎస్ నాగేశ్వరరావు,డాక్టర్ బి హెచ్. వి .రమాదేవిని.పలు కార్యక్రమా ల్లో పాల్గొంటున్నారనీ, ఎన్.ఎస్.ఎస్.లో ఎక్కువ కార్యక్రమాలు చేసి చేపట్టే ఏకైక సంస్థ ఆదిత్యగా ఆయన ప్రస్తుతించారు.ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ జి.వి.ఎస్ నాగేశ్వరరావు వందన సమర్పణ చేయగా, డాక్టర్ బి.హెచ్.వి రమాదేవి కె.మహేశ్వరి,పి సాయి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఆగమ వైభవమే ఆలయ నృత్యం

## - ధవళేశ్వరం శ్రీవారి సన్నిధిలో ధనుర్మాస నృత్యారాధన

**ధవళేశ్వరం,విశ్వం వాయిస్ న్యూస్:** అంతరించిపోయిన ఆగమ శాస్త్రీయ నర్తనం ఆలయ నృత్యాన్ని పునః సృష్టి గావించి రాజమహేంద్రవరానికి అంతర్జాతీయ ఖ్యాతి నందించిన విఖ్యాత నాట్య పండితుడు, నర్తనయోగి డాక్టర్ సప్పా దుర్గా ప్రసాద్ ఆచార్య తత్వంలో 40 వ ధనుర్మాస నృత్యారాధన ధవళేశ్వరం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో వైష్ణవాగమరీతిలో నిర్వహించారు.తొలుత స్వామి సన్నిధిలో 12 మంది చిన్నారి నర్తకీమణులు పుష్పాంజలి సమర్పించి చూర్ణికలు పఠించి నృత్యారాధనకు అంకురార్పణ చేశారు.భానుదుర్గ,కీర్తి, జ్ఞాన అక్షర పర్ణిత,తేజశ్రీ ఆగమ నృత్య భంగిమలు ఆచార్య సప్పా పరిశోధన పాండిత్యానికి నిదర్శనంగా రంజింప చేశాయి. అనంతరం మనస్వి, ఆక్షర, నిషిత, శివాని, నందిత శ్రీశైల వైభవాన్ని కనుల ముందు నిలిపారు.తర్వత అన్నమాచార్య కీర్తనలకు నర్తించారు. అదివో అల్లదివో కీర్తనతో ప్రేక్షకులకు వైకుంఠ దర్శనప్రాప్తి కలిగించారు.నర్తించిన 12 మంది నర్తకీమణులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందించి డాక్టర్ సప్పా దుర్గా ప్రసాద్ ను ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు.

# సీతానగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం పువ్వాడ సత్యమాంబ మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కన్నూరు సతీష్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గణితం పట్ల భయం పోయి దాని పట్ల అవగాహన పెంచుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గణిత పోటీలు నిర్వహించారు. గణిత మేధావి శ్రీనివాస్ రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బ్రహ్మాజీ, పి.డి.శంకర్, పుష్ప సరళ, నిర్మల రాజేశ్వరి, ఉమాదేవి, శ్రీనివాసరావు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# నిబంధనల ప్రకారమే మేము వ్యాపారం చేస్తున్నాం



- వ్యాపారులపై నిందారోపణలతో దాడులు చేయడం సరికాదు భరత్
- సంస్థ ఆదాయంలో చాలా వరకు సామాజిక సేవలకు వినియోగం
- ఇదికొత్త విష సంస్కృతి... దుష్ట సంప్రదాయం
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుమతితోనే మాంసం ఎగుమతి
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుతో ఉంటున్నానని భరత్ నిందలు వేస్తున్నారు
- మేం గోవధ చేయడం లేదు
- పిఠాపురంలో కాదు... మా స్లాటర్ హౌస్ ప్రత్తిపాడులో
- అల్ సమీగ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత అబ్దుల్లా

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మాజీ ఎంపీ మార్గాని భరత్ తన రాజకీయ లబ్ధి కోసం వ్యాపారులపై నిందలు చేస్తూ, అసత్య ఆరోపణలు చేసే దుష్ట సంస్కృతికి తెర తీశారని, ఇది మంచి పరిణామం కాదని అల్ సమీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత మహ్మద్ అబ్దుల్లా ఆవేదన వ్యక్తంచేశారు.ది రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అబ్దుల్లా మాట్లాడారు. రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు)తో కలిసి ఉంటున్నామనే అక్కసుతో, మాజీ ఎంపీ భరత్ తమ వ్యాపారాలను దెబ్బతీసే విధంగా అసత్య ఆరోపణలు చేయడం తగదని హితవు పలికారు. వ్యాపారులను ఇబ్బంది పెట్టాలను కోవడం దుష్ట సంప్రదా యమని ఆవేదన వ్యక్తంచేశారు. వాస్తవాలను వక్రీకరించి దాడి చేసే విధంగా మాట్లాడం మంచిది కాదన్నారు. భరత్ ఆరోపించినట్లు తాము గోవధ చేయడంలేదన్నారు. తాము గోవుల జోలికి వెళ్లమన్నారు.తమ స్లాటర్ హౌస్ ప్రత్తిపాడులో ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అన్ని అనుమతుల తీసుకుని గేదె మాంసం మాత్రమే విదేశాలకు ఎగుమతి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.భరత్ రాజకీయ లబ్ధి కోసం తమపై నిందలు వేయడం మంచి పద్ధతి కాదన్నారు.గత 12 సంవత్సరాలుగా తాము ప్రత్తిపాడులో ఈ వ్యాపారం చేస్తున్నామని, తద్వారా వందలమంది ఉపాధి పొందుతున్నారని,వేలాది మందికి పరోక్షంగా జీవనోపాధి లభిస్తోందని అబ్దుల్లా వివరించారు. తమ సంస్థ ఆదాయంలో చాలా వరకు సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగిస్తుంటామని చెప్పారు. చట్ట పరిధిలో జరిగే తమ ఎగుమతుల వల్ల ప్రభుత్వానికి విదేశీ మారక ద్రవ్యం లభిస్తోందన్నారు. పది దేశాలకు ఎగుమతి చేస్తామని చెప్పారు. ఇటీవల జాయింట్ కలెక్టర్ కూడా ఆకస్మిక తనిఖీ చేసి అన్నీ సక్రమంగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారని, ఫుడ్ సేఫ్టీ కూడా పాటిస్తుంటామని తెలిపారు. భరత్ కూడా తమకు మిత్రుడేనని గతంలో ఆయన సీఫుడ్ వ్యాపారం చేయాలని ఉందని వివరాలు అడిగితే అందచేశామని అబ్దుల్లా చెప్పారు. ఇంతకాలం బాగానే ఉన్నారన్నారు. ఇప్పుడు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుతో కలిసి ఉంటున్నామని ఇలా వ్యాపారాలపై దాడి చేయడం, నిరాధార ఆరోపణలు చేయడం వర్తకులకు శుభపరిణామం కాదని హితవు పలికారు. పశుసంవర్ధక శాఖ నియంత్రణలో తమ ఎగుమతులు జరుగుతున్నాయని చెప్పారు. ఇటువంటి స్లాటర్ హౌస్ లు మన రాష్ట్రంలో ఐదు, దేశ వ్యాప్తంగా 200లకు పైగా ఉన్నాయని, వాటిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం వస్తోందని అబ్దుల్లా వివరించారు. సంస్థ ఆపరేషన్స్ మేనేజర్ పవన్ మాట్లాడుతూ తమ ఎగుమతులు అంతర్జాతీయ ప్రమాణాలతో జరుగుతాయని, నూరు శాతం ఫుడ్ సేఫ్టీ పాటిస్తామని స్పష్టం చేశారు. దక్షిణాదిలోనే తమ సంస్థ ఉత్తమ ఎగుమతుల సంస్థగా అవార్డులు అందుకున్నట్లు చెప్పారు. ఇక్కడ గేదె మాంసం మాత్రమే ఎగుమతి అవుతోందని తెలిపారు. డిప్యూటీ జనరల్ మేనేజర్ ప్రసాదరావు మాట్లాడుతూ 12 సంవత్సరాలుగా ఉన్న తమ స్లాటర్ హౌస్ నుంచి గేదె మాంసం మాత్రమే ఎగుమతి అవుతోందని తద్వారా రాష్ట్రానికి, దేశానికి ఆదాయం లభిస్తుందన్నారు. మీడియా సమావేశంలో సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# పీసా కమిటీ ఉపాధ్యక్షుడు జీడి రామారావుదొర, కార్యదర్శి కారం సోమరాజుదొర ఏకగ్రీవ ఎన్నిక

**దేవీ పట్నం,విశ్వం వాయిస్ న్యూస్:** పీసా గ్రామసభ ఎన్నికలకు దేవీపట్నం ఎన్నికల అధికారి డిప్యూటీ తహశీల్దార్ పి.జనార్ధన్ రావు నిర్వహించారు. జనార్ధన్ రావు మాట్లాడుతూ మంటూరు గ్రామ పంచాయితీ సర్పంచ్ తోకల నాగ రత్నం, మంటూరు గ్రామ పంచాయితీ సెక్రటరీ తేజశ్రీ అధ్యక్షన పీసా గ్రామ సభ ఎన్నికలు నిర్వహించటం జరిగింది.చిన్నారి గండి అర్ అండ్ అర్ కాలనీ చెలక వీధి,మూల మెట్ట,మెట్ట వీధి ఎంపీపీ స్కూల్ నందు గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా పీసా గ్రామ సభ కమిటీ ఉపాధ్యక్షుడుగా జీడి రామారావు దొరను, కార్యదర్శిగా కారం సోమరాజు దొరను ఎన్నుకోవటం జరిగిందన్నారు.అనంతరం నియామక పత్రాలు అందించటం జరిగిందన్నారు. ఈ పీసా గ్రామ సభ ఎన్నికలకు ఓటు హక్కు కల్గిన స్త్రీలు, పురుషులు అందరూ పాల్గొని ఏకగ్రీవంగా ఉపాధ్యక్షుడు,కార్యదర్శిని ఎన్నుకున్నరన్నారు. ఈ



కార్యక్రమంలో డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం,మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్లు, ఆదివాసీ జేఏసీ రాష్ట్ర నాయకులు తెల్లం శేఖర్, కారం రామన్న దొర,యలగాడ నాగేశ్వరరావు,మడి అప్పన్న దొర, కారం రాజన్న దొర, మరియు వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ జయాంజలి,డిజిటల్ అసిస్టెంట్ రమేష్, మహిళ పోలీసులు ప్రియాంక, మడి పార్వతి మరియు అధిక సంఖ్యలో ఆదివాసీ ప్రజలు పాల్గొన్నారు.

# ఊరు వాడ ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు : రాజా

## - నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు

**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:** వైఎస్‌ఆర్సిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని రాజానగరం నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వైఎస్ ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా తెలిపారు. శనివారం జగన్ జన్మదినాన్ని పురస్క రించుకుని రాజానగరం మండలం రాధేయపాలెంలో జక్కంపూడి రామ్మోహనరావు ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష ప్రారంభించమన్నారు. కోరుకొండ మండలం శ్రీరంగపట్నంలో జక్కం పూడి రామ్మోహన్ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి వైద్యశిబిరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరు శ్రీనివాస్, జక్కంపూడి రాజా ప్రారంభించారు. కోరుకొండ మండలంలో పలు




గ్రామాల్లో జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజా మాట్లా డుతూ గెలుపు ఓట మిలు సర్వసాధారణమని, అధికారం లేకున్నా ఊరు,వాడ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న వైద్య సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం పార్లమెంటరీ ఇన్చార్జి గూడూరు శ్రీనివాస్, రాజా సతీమణి డాక్టర్ రాజశ్రీ, డాక్టర్ జ్యోతి కుమారి, జిఎస్ఎన్ఎల్ వైద్య సిబ్బంది,

# బలమైన పునాదులతోనే అద్భుత ఫలితాలు

## ముగిసిన 5వ దశ ఆరు రోజుల శిక్షణ

**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రాథమిక పాఠశాలల్లో విద్యారుర్థలకు భాష, గణితంలో పునాది అభ్యసనం బలంగా ఉండాలని అప్పుడే అద్భుతమైన ఫలితాలు వస్తాయని సమగ్ర శిక్షా స్టేట్ అబ్జర్వర్ ఆర్.రంగయ్య, డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జయశ్రీలు పేర్కొన్నారు. మండలంలోని కొండ గుంటూరులో జరుగుతున్న ఎఫ్ఎల్ఎన్ ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రంగయ్య, జయశ్రీలు మాట్లా డుతూ ఉపాధ్యాయులు తీసుకున్న శిక్షణ క్షేత్ర స్థాయిలో సమర్ధవంతంగా అమలు చేసినప్పుడే ఫలితం బాగా వస్తుందన్నారు. నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో అమలు చేసినప్పుడే శిక్షణకు సార్ధకత ఏర్పడుతుందన్నారు. విద్యార్థి స్థాయికి అనుగుణంగా బోధన చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. శిక్షణా కార్యక్రమం కోర్సు కోఆర్డినేటర్, కోనసీమ జిల్లా సమగ్ర శిక్షా అకడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు భాష, గణితంలో బలమైన పునాదులు ఏర్పరచడం కోసం ఒకటవ తరగతి



బోధిస్తున్న ఉపాధ్యాయులకు ఆరు రోజుల శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఆటపాటలతో ఉపాధ్యాయులు పొందిన శిక్షణ క్షేత్ర స్థాయిలో అమలు చేయాల్సిన గురుతర బాధ్యత శిక్షణ పొందిన ఉపాధ్యాయులపై ఉందన్నారు. కాలానుగుణంగా వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా నూతన పద్దతులను, టెక్నాలజీని అన్వయించి, విద్యార్థులకు స్నేహపూర్వక వాతావరణంలో బోధన చేయాలన్నారు. ఐదవ దశలో 277 మంది ఉపాధ్యాయులు శిక్షణ పొందినట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు ఆటపాటలతో శిక్షణను తీసుకున్నారన్నారు. రాష్ట్ర ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకు 6వ దశ శిక్షణ ఈ నెల 26 నుంచి 31వ తేదీ వరకు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆరు రోజుల శిక్షణలో భాగంగా ఉపాధ్యాయులు తయారు చేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్(టీఎల్ఎం) తయారీలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఐదు గ్రూపుల ఉపాధ్యాయులకు అతిధుల చేతుల మీదుగా బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఫర్ మేకింగ్ టీఎల్ఎం అవార్డులు అందజేశారు. సమావేశంలో ఎంఈవోలు కె.తిరుమలరావు, సీహెచ్.ఆంజనేయులు, డైట్ లెక్చరర్స్ డి.సుజాతారత్నం, ఎం.గంగాధరరావు, కేఆర్పీ ఎం.రాంబాబు, డీఆర్పీలు ఎం.పైడిరాజు, జి.వి.శ్రీనివాస్, ఏవీఆర్ రమణ, వీఎన్‌వీడీ ప్రసాద్, బి.సురేష్, జి.సురేష్, కె.శ్రీనివాస్, ఎన్కే చైతన్య, ఎం.సత్యనారాయణ, జి.శ్రీనివాస్, ఎం.ఆర్.శేఖర్, వై.పద్మ, టి.శివన్నారాయణ, పీఎన్ఎస్ శ్రీనివాసకుమార్, కె.నాగేశ్వరరావు, ఎం.విజయ్, కె.చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సీతానగరం మండలంలో మట్టి మాఫియాను అధికారులు అడ్డుకోవాలి

## సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల





**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పెద కొండేపూడి, అచ్చియ్య పాలెం గ్రామాల మధ్యలో ఉన్న పాత గండికోటకు చెందిన ప్రభుత్వ కాలువ భూమిలో ఎటువంటి అనుమతులు లేకుండానే సీతానగరం మండలానికి చెందిన కొందరు వ్యక్తులు రాత్రి వేళల్లో లారీల ద్వారా మట్టిని,గ్రావెల్ను తరలిస్తూ సొమ్ములు చేసుకుంటున్నారని సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు ఆరోపించారు. ఈ సందర్భంగా పలివెల మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఈ మట్టి మాఫియా కొండలను కొల్లగొట్టి సొమ్ములు చేసుకున్నారని నేటి కూటమి ప్రభుత్వంలో కూడా ఇదే ధోరణిని అవలంబిస్తూ తమ జేబులు నింపుకుంటున్నారని అన్నారు. రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణను వివరణ కోరడం జరిగిందని అధికారుల నుండి ఎటువంటి అనుమతులు రాత్రి వేళల్లో గ్రావెల్ తరలించేందుకు అనుమతులు లేవని తెలిపారని పలివెల అన్నారు. మట్టి మాఫియా మళ్ళీ చెలరేగుతుందని అధికారులు అడ్డుకోవలసిన బాధ్యత ఉందని తెలిపారు. మండలంలో అధికారుల కళ్ళముందే లారీలతో మట్టిని తరలిస్తున్నా స్పందన కరువైందని అనడంలో ఎటువంటి సందేహం లేదని ఆయన అన్నారు.

పర్యావరణానికి ఆటంకం వాటి ల్లేలా మట్టి మాఫియా చెల రేగుతుందని గ్రావెల్ డిమాండ్ ఉండడంతో పది అడుగుల లోతు తవ్వుచూ భారీ యంత్రాలతో ఇళ్ళకు,వెంచర్లకు అక్ర్మంగా మట్టిని తరలిస్తున్నారని నాణ్యమైన మట్టిని ఐదువేల నుండి పదివేల రూపాయల వరకూ లారీల ద్వారా అమ్ముతున్నారని అన్నారు. కొండలను నామరూపాలు లేకుండా చేయడం వలన పెద్ద పెద్ద చెట్లను తొలగించడంతో భవిష్యత్తులో పర్యావరణ సమస్యలు ఎదురై వర్షాలు కురవని సందర్భాలు ఎదురవుతాయని అన్నారు. ఇప్పటికైనా అటవీశాఖ, మండల అధికారులు తక్షణమే స్పందించి ఎటువంటి అనుమతులు లేకుండా లారీల ద్వారా మట్టిని, గ్రావెల్ ను తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు చేపట్టి ప్రజాధనాన్ని వృధా కాకుండా చూడాలని కోరుతున్నానని వీరబాబు తెలియజేశారు.

# జగన్ పై దేవుడి ఆశీస్సులు సంపూర్ణంగా ఉండాలి

- మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కూటమి
- సూపర్ సిక్స్ వంటి అబద్ధపు హామీలు గుప్పించారు
- జగనన్న మళ్ళీ అధికారంలోకి వస్తే ప్రజలు మేలు జరిగేది
- వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకల్లో మార్గాని భరత్ రామ్
- ఘనంగా వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలు, క్రికెట్ టోర్నీ ప్రారంభం






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మనసున్న వైఎస్ జగన్ ప్రజలకు ఎంతో మంచి చేసే వ్యక్తి అని, అయితే మాయమాటలతో కూటమి అధికారంలోకి వచ్చి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని వైఎస్‌ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ విమర్శించారు. జగన్ మళ్ళీ అధికారంలోకి వచ్చి ఉంటె ప్రజలకు మరింత జరిగేదన్నారు. వైఎస్ ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా స్థానిక వి.ఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ లో మార్గాని భరత్ రామ్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ప్రియదర్శిని మూగ చెవిటి పాఠశాల చిన్నారులతో కేక్ కటింగ్ చే యించారు. హ్యాపీ బర్త్ డే టూ జగనన్న అంటూ అందరూ నినదించారు. ఈసందర్భంగా భరత్ రామ్ మీడియాతో మాట్లాడుతూ జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అందించారని, మహిళల పురోగతికి కృషి చేసారని అన్నారు.జగన్ మనసున్న లీడర్ అని పేర్కొన్నారు.అయితే మాయమాటలు చెప్పి,సూపర్ సిక్స్ పేరుతొ అబద్ధపు హామీలు గుప్పించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ఆయన ధ్వజమెత్తారు. బడ్జెట్ లో సూపర్ సిక్స్ లకు సంబంధించి ఒక్క కేటాయింపు కూడా లేదని విమర్శించారు. రానున్న రోజుల్లో దేవుడి ఆశీస్సులు పుష్కలంగా జగనన్నపై ఉండాలని అయన ఆకాంక్షించారు. ప్రతి మహిళను లక్షాధికార్ని చేస్తానని దివంగత నేత డా వైఎస్ రాజశేఖర రెడ్డి చెప్పారని భరత్ గుర్తుచేశారు. ఆదిశగా జగనన్న కృషి చేసారని తెలిపారు రానున్న రోజుల్లో మహిళల పురోగతికి జగనన్న కృషిచేస్తారని, ఇందుకు దేవుడి ఆశీస్సులు ఉండాలని, తప్పకుండ ఉంటాయని ఆయన అన్నారు. అనంతరం వైయస్సార్ క్రికెట్ టోర్నమెంట్ ని భరత్ రామ్ ప్రారంభించగా, రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు,బీసీ జేఏసీ ఛైర్మన్ మార్గాని నాగేశ్వరరావు లాంఛనంగా క్రికెట్ ఆడారు. అనంతరం టీమ్స్ నడుమ క్రికెట్ టోర్నీ సాగింది. వైఎస్ఆర్ సీపీ నాయకులు ఎన్వీ శ్రీనివాస్, దాసి వెంకట్రావు, మజ్జి అప్పారావు, పెంకె సురేష్ కుమార్,మార్తి నాగేశ్వరావు,గుర్రం గౌతమ్, పితా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మోటారు సైకిల్ దొంగ అరెస్ట్

## 14 లక్షలు విలువ చేసే పది మోటార్ సైకిల్ స్వాధీనం

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం చుట్టుపక్క ల పరిసర ప్రాంతాలలో మోటార్ సైకిళు దొంగతనం ఎక్కువగా జరుగుతున్న దృష్ట్యా తూర్పుగోదావరి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డి. నరసింహ కిషోర్ ఐపీఎస్ వారి ఆధ్వర్యంలో దొంగతనాలు జరగకుండా నియంత్రిం చేందు కుగాను జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్లో ప్రత్యేక టీములు ఏర్పాటు చేసి ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ వారికి ఎప్పటికప్పుడు పలు సూచనలు చేస్తున్నారు. దీనిలో భాగంగా నార్త్ జోన్ ఇంచార్జ్ కొవ్వూరు డి.ఎస్.పి జి . దేవకుమార్ ఆధ్వర్యంలో కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్య కిషోర్, సీతానగరం సబ్ ఇన్స్పెక్టర్ డి. రామ్ కుమార్ సిబ్బందితో కలిసి ప్రస్తుతం ఉండే ఉండేశ్వరపురంలో ఉంటున్న ముద్దాయి బండారు రాము (రాంబాబు) సన్నాఫ్ లేటు నూకరాజును అరెస్టు చేశారు. సదరు వ్యక్తి జల్సా లకు అలవాటు పడి సులువుగా డబ్బులు సంపా దించాలని, ఇళ్ళ ముందు ఇతర పలుచోట్ల పార్కింగ్ చేసిన మోటార్ సైకిళ్లను మారుతాళంతో తీసి ఎవరికీ తెలియని చోట వాటిని దాచిపెట్టి ఒక్కొకటిగా అమ్మి వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తున్నాడు. గతంలో బండారు రాము (రాంబాబు) పై వివిధ పోలీస్ స్టేషన్లలో 14 కేసులు ఉండగా అన్ని కేసులలో శిక్ష అనుభవించాడు. ముద్దాయి మొత్తం 10 మోటార్ సైకిళ్లను మిర్తిపాడు, బొబ్బిలంక, ఉండే శ్వరపురం, తొర్రేడు గ్రామాలలో దొంగిలించాడు. వాటి మొత్తం విలువ సుమారు నాలుగు లక్షలు. ఈ చోరీచేసిన మోటార్ సైకిళ్లను ముద్దాయి యొద్ద నుండి సీజ్ చేసి అతనిని అదుపులోకి తీసుకుని రాజ మహేంద్రవరం హానరబుల్ కోర్ట్ V11 ఏ జె ఎఫ్ సి ఎం కోర్టుకు రిమాండ్ కు పంపించడం జరుగుతుందన్నారు .ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముద్దాయిని పట్టుకుని మోటార్ సైకిళ్లు రికవరీ చేయడంలో ప్రతిభ కనపరిచిన అధికారులను సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.




# సరస్వతిలో విజేతలకు బహుమతి ప్రదానోత్సవం: పెనకటి.

## -ఘనంగా రామానుజన్ 137వ జయంతి

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ సరస్వతి విద్యకేతన్ నందు రామానుజన్ 137వ జయంతి, సరస్వతి నికేతన్ వ్యవస్థాపకులు స్వర్గీయ పెనకటి సన్యాసిరావు 15వ వర్ధంతి సందర్భంగా రామానుజన్ మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ ను నిర్వహించినట్లు కరస్పాండెంట్ పెనకటి గంగాధర్ తెలిపారు. విద్యార్థుల మానసిక, శారీరిక వికాసానికి ఆటల పోటీలు నిర్వహించమన్నారు.శనివారం సరస్వతి నికేతన్ లో తల్లితండ్రుల సమక్షంలో విజేతలకు బహుమతి ప్రధానం పెనకటి శివాజీ, పెనకటి గంగాధరరావు చేతుల మీదుగా జరిగింది. శివాజీ మాట్లాడుతూ విద్యార్థులను చదువులోనే కాక ఆటలలో ప్రోత్సహిస్తే దేశం గర్వించదగ్గ ఆటగాళ్లు తయారవుతారన్నారు. గంగాధర్ మాట్లాడుతూ




సరస్వతి విద్యానికేతన్ 25 వసంతలలో ఎందరో విద్యార్థులు గొప్ప స్థాయికి ఎదిగారన్నారు. నిర్మల మాట్లాడుతూ తన ఉన్నత విద్యకు ఎంతో దోహదపడిన సరస్వతి నికేతన్ తన జీవితంలో మైలురాయిగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కరెస్పాండంట్ పెనకటి గంగాధరరావు ,వైస్ ప్రిన్సిపాల్ నాళం దుర్గాప్రసాద్, ప్రధానో పాధ్యాయురాలు కాకర ప్రభావతి, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు

# జనవరి కల్లా 'వార్-2'

హృతిక్ రోషన్ - తారక్ కాంబినేషన్‌లో ఆయాన్ ముఖర్జీ దర్శకత్వంలో 'వార్-2' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే చాలా భాగం షూటింగ్ పూర్తయింది. దుబాయ్, మలేషియా సహా స్వదేశంలో రెండు..మూడు షెడ్యూల్స్ పూర్తి చేసారు. తాజాగా ఇటీవల మొదలైన మరో షెడ్యూల్ కూడా పూర్తయింది. ఎన్టీఆర్‌పై సోలో ఎపిసోడ్స్‌తో పాటు, హృతిక్ రోషన్‌లపై కొన్ని కీలకమైన సన్నివేశాలు ఈ షెడ్యూల్‌లో చిత్రీకరించారు. తాజాగా ఈ షెడ్యూల్ పూర్తవ్వడంతో తారక్ ముంబై నుంచి హైదరాబాద్‌కు చేరుకున్నట్లు తెలుస్తోంది. అయితే తారక్ పోర్షన్‌ని ఎట్టి పరిస్థుతుల్లో జనవరి కల్లా పూర్తి చేయాలని మేకర్స్‌ని కోరుతున్నట్లు సమాచారం. సన్నివేశాల సహా పాటల షూటింగ్ కూడా పూర్తి చేసి రిలీవ్ అవ్వాలని తారక్ ప్లాన్ చేసుకుంటున్నాడు. ఫిబ్రవరి తొలి వారం నుంచి ప్రశాంత్ నీల్ చిత్రాన్ని పట్టాలెక్కించాలన్నది తారక్ ప్లాన్. దీనిలో భాగంగా 'వార్-2' మేకర్స్ ని తారక్ తొందర పెడుతున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి జనవరి నుంచి ప్రశాంత్ నీల్ పట్టాలెక్కించాలనుకున్నాడు. కానీ తారక్ డేట్లు కుదరకపోవడంతో ఫిబ్రవరికి మారింది. దీంతో తారక్ కూడా వార్ -2 మేకర్స్ పై ఒత్తిడి తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది. ఒకేసారి రెండు సినిమాల షూటింగ్ లో పాల్గొనడం అసాధ్యమైన పని. రెండు కూడా భారీ యాక్షన్ చిత్రాలే. అలాంటి సినిమాల షూటింగ్ లో ఏకకాలంలో పాల్గొనడం ఏనడుకైనా ఇబ్బందే. అందుకే 'దేవర' రిలీజ్ అనంతరం ఎక్కువ సమయం తీసుకోకుండా 'వార్-2' సెట్స్ కి వెళ్లడం మొదలు పెట్టాడు. అప్పటి నుంచి నిర్విరామంగా 'వార్ -2' షూటింగ్ లో పాల్గొంటున్నాడు. వార్-2 ఇదే ఏడాది రిలీజ్



కానుంది. దీనిలో భాగంగా ఆగస్టు నుంచి ప్రచారం పనులు మొదలు పెట్టాలన్నది మేకర్స్ ప్లాన్. తారక్ మళ్లీ ఆగస్టులో వార్ -2 ప్రచారం కోసం కొన్ని రోజులు కేటాయించాల్సి ఉంటుంది.

# ఆమ్నా షరీఫ్ స్టైలిష్ సెట్



అమ్నా షరీఫ్ తన గొప్ప ఫ్యాషన్ ఎంపికలతో ఆమె అభిమానులను ఆకట్టుకుంటుంది. అందంగా కనిపించడం ఎలాగో ఆమెకు ఎప్పుడూ తెలుసు. కొత్త సంవత్సరం సీజన్ సమీపిస్తున్నందున, ఆమె తన శైలిని ప్రదర్శించడానికి ఇది సరైన సమయం. ఆమె అందమైన బీచ్ బట్టలు మరియు స్టైలిష్ సెట్‌లను ధరిస్తుంది. ఆమె ఎంచుకున్న ప్రతి లుక్‌లో ఆమ్నా చాలా బాగుంది. ఆమె చాలా విభిన్నమైన స్టైల్స్‌ని ఎలా ధరించగలదో ఆశ్చర్యంగా ఉంది. ఆధా ఇష్క్ లో తన పాత్ర ద్వారా ఆమ్నా గుర్తింపు పొందింది. ఇది భారతీయ రొమాంటిక్ డ్రామా వెబ్ సిరీస్. 24 ఫ్రేమ్స్ మీడియా బ్యానర్‌పై భైరవి రాయచూర నిర్మించారు. ఈ కార్యక్రమంలో ఆమ్నా షరీఫ్, గౌరవ్ అరోరా మరియు ప్రతిభా రంతా ఉన్నారు. ఇది మే 12, 2022న వూట్ సెలెక్ట్ ప్లాట్‌ఫారమ్‌లో విడుదలైంది. మొదటి సీజన్‌లో తొమ్మిది ఎపిసోడ్‌లు ఉన్నాయి. తన ఇన్‌స్టాగ్రామ్‌లో, ఆమ్నా చాలా చిత్రాలను పంచుకుంది. ప్రతి చిత్రం ఫ్యాషన్ పట్ల ఆమెకున్న ప్రేమను ప్రదర్శిస్తుంది. డిఫరెంట్ డ్రస్సులు వేసుకుని అందరిలోనూ అద్భుతంగా కనిపిస్తోంది. సొగసైన గౌన్‌ల నుండి క్యాజువల్ వేర్ వరకు మిక్స్ అండ్ మ్యాచింగ్ చేయడం ఆమెకు తెలుసు. ఆమ్నా ఆన్‌లైన్‌లో షేర్ చేసే ప్రతి రూపాన్ని ఆకర్షిస్తుంది. ఆమె వేసుకునే ప్రతి డ్రెస్ ఆమె వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తుంది. ఆమె సాంప్రదాయ లేదా ఆధునిక దుస్తులను ఎంచుకున్నా, ఆమె ఎల్లప్పుడూ రూపాన్ని చంపుతుంది.

# క్రిస్మస్ సీజన్‌లో 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్'

క్రిస్మస్ సీజన్‌లో బాక్సాఫీస్ వద్ద అదృష్టాన్ని పరీక్షించుకోడానికి వస్తున్న సినిమాలలో "శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్" కూడా ఒకటి. డిసెంబర్ 25వ తేదీన థియేటర్లలో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ప్రమోషనల్ కంటెంట్ లో కమెడియన్ వెన్నెల కిషోర్ ను హైలెట్ చేయడంతో, ఈయనే ఈ సినిమాకి 'హీరో' అని అందరూ భావించారు. కానీ పోస్టర్స్ లో ప్రధానంగా కనిపిస్తున్న కిషోర్.. ప్రమోషన్స్ లో మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. దీంతో వెన్నెల కిషోర్ చిన్న సినిమా ప్రచారానికి సహకరించడం లేదంటూ రూమర్స్ వైరల్ అయ్యాయి. ప్రస్తుతం యూఎస్‌లో ఉన్న కిషోర్ తాజాగా దీనిపై క్లారిటీ ఇచ్చారు. ఇప్పటికీ 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్' సినిమా స్టోరీ తనకు పూర్తిగా తెలియదని, దర్శక నిర్మాతలు తనకు కథ చెప్పలేదని వెన్నెల కిషోర్ స్పష్టం చేసినట్లుగా తెలుస్తోంది. మొదట్లో సినిమాలో తనది మధ్యలో వచ్చే చిన్న పాత్ర అని, ఏడుగురిని విచారించే పాత్ర కోసం ఏడు రోజుల కాల్ షీట్స్ సరిపోతాయని చెప్పారట. షూట్ చేసిన తర్వాత, మళ్ళీ ఇంకా ఒక రోజు కావాలంటే వెళ్లి షూటింగ్ చేసి వచ్చారట కిషోర్. అయితే కొన్నాళ్ళకు



మళ్ళీ వచ్చి సాంగ్ లో కనిపించాలని చెప్పి అదనంగా ఇంకో రోజు అడిగారట. ఇలా సినిమా కోసం మొత్తం పది వర్కింగ్ డేస్ తీసుకున్నారట. అయితే గెటప్ శ్రీను, అనీష్ కురివెళ్ల లాంటి వారు ఫోన్ చేసి సినిమాలో హీరో మీరే అంట కదా? అని వెన్నెల కిషోర్ ను అడగడంతో.. ఇదే విషయాన్ని డైరెక్టర్ ను అడిగారట వెన్నెల కిశోర్. సినిమాలో హీరో వేరే ఉన్నాడని దర్శకుడు సమాధానమిచ్చారట. ఆ తర్వాత స్క్రీన్ ప్లే అంతా మార్చేసి మళ్లీ కిషోర్ తో కొత్తగా డబ్బింగ్ చెప్పించారట. కానీ ఇప్పుడేమో 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్' సినిమాకి తనే హీరో అన్నట్లు ప్రాజెక్ట్ చేస్తూ ప్రమోషన్స్ చేస్తున్నారని వెన్నెల కిషోర్ అంటున్నారు. తానేదో సినిమా ప్రచారానికి సహకరించడం లేదనే విధంగా మాట్లాడుతున్నారని, తాను యుఎస్ వెళుతున్నాననే విషయం కూడా చిత్ర యూనిట్ కు ముందే తెలుసని వివరణ ఇచ్చారు. 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్' సినిమాని కోలుగోలు చేసిన వంశీ నందిపాటి ఇటీవల మీడియా మీట్ లో ఇదే విషయం మీద కీలక వ్యాఖ్యలు చేసారు. ప్రమోషన్స్ కు హీరో ఎందుకు రావడం లేదని ప్రశ్నించగా.. "సినిమాలో వెన్నెల కిషోర్ హీరో కాదు. సినిమాకి కథే హీరో. సినిమా చూసినప్పుడు కథనే నమ్మాను.

## గర్వించదగ్గ శాస్త్రవేత్త శ్రీనివాస్ రామానుజన్


### ఎంపీఎస్‌లో గణిత విజ్ఞాన ప్రదర్శన



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రపంచం గర్వించదగ్గ శాస్త్రవేత్త శ్రీనివాస్ రామానుజన్ భారతీయుడు కావడం భారతీయులందరికీ గర్వకారణమని మండపేట మండల విద్యాశాఖాధికారి నాయుడు రామచంద్రరావు అన్నారు. రామానుజన్ 137వ జయంతిని పురస్కరించుకుని మండపేట ఎంపీఎస్ విద్యా సంస్థల అధినేత వల్లూరి చిన్నారావు ఆధ్వర్యంలో స్కూల్లో నిర్వహించిన గణిత విజ్ఞాన ప్రదర్శనను ఆయన తిలకించి మాట్లాడారు. ఈ సందర్భంగా 5,6,7,8,9 తరగతుల విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టు లను ఆయన పరిశీలించి ప్రతీది క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. పలువురు విద్యార్థులను ఆయన అభినందించి కొనియాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలోనూ ఏదో ఒక సందర్భంలో ఖచ్చితంగా ఉపయోగపడేది గణితమేనని అన్నారు. ప్రతి ఒక్కరూ గణిత శాస్త్రం పై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ గణేష్, గణిత ఉపాధ్యాయులు మార్నాల రాంబాబు, అప్పలబత్తుల నాగేంద్ర రామాచార్యులు, కొంపెల్ల శుభశ్రీ, వెదురుపర్తి సౌమ్య,బట్టు పావని తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక వ్యాపారస్తులతో తహసీల్దార్, ఎస్సై సమావేశం

### - ట్రాఫిక్ నియంత్రణ ధరల పట్టికలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచన



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి జిల్లా చింతూరు మండల కేంద్రంలో గల స్థానిక వ్యాపారస్తులతో చింతూరు ఎస్సై రమేష్,తహసీల్దార్ చిరంజీవి రావు శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహసీల్దార్, ఎస్సై మాట్లాడుతూ వ్యాపారస్తులకు తగు సూచనలు చేశారు. ప్రతి షాపు యజమాని వారి షాపు వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అలాగే ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడం వద్ద వాహన దారులు అలాగే ప్రజలు తీవ్ర ఇబ్బందులుకి గురవుతున్నారని.. డ్రైనేజీ దాటి ముందుకు రావొద్దని హెచ్చరించారు. అలాగే ప్రతి దుకాణాల యజమాని వారు విక్రయించే వస్తులకు ధరల పట్టికలు తప్పనిసరిగా ముందు పెట్టాలి అని తగు సూచనలు చేశారు.

## కాలుష్య నియంత్రణ ప్రజా శ్రేయస్సు దృష్ట్యా

# తప్పనిసరిగా పటిష్టమైన భద్రతా చర్యలు పాటించాలి


### జిల్లా కలెక్టర్ అర్.మహేష్‌కుమార్

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం డిసెంబర్ 21: చమురు మరియు సహజ వాయుల సంస్థ చమురు నిక్షేపాలను అన్వేషిస్తున్న ప్రాంతాలలో పర్యావరణ మరియు కాలుష్య నియంత్రణ ప్రజా శ్రేయస్సు దృష్ట్యా తప్పనిసరిగా పటిష్టమైన భద్రతా చర్యలు పాటిం చాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పేర్కొ న్నారు శనివారం జిల్లా కలెక్టర్ రాజమండ్రి నందు ఓఎన్జిసి కార్యాలయాన్ని (అసెట్) మొదటిసారి సందర్శించారు. ఓఎన్జిసి రాజమండ్రి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, అసెట్ మేనేజర్, శాంతాను దాస్ ఓఎన్జిసి సీనియర్ అధికారులతో కో-ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. తొలుత గా జిల్లా కలెక్టర్ ఓ ఎన్ జి సి అధికారులతో కలిసి జాతిపిత మహాత్మాగాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాలకు పూల మాలలు అలంకరించి పుష్పగుచ్చాలతో ఘనం గా నివాళులర్పించి కార్య క్రమాన్ని ప్రారంభించారు తొలుతగా ఓఎన్జిసి కార్యకలాపాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వీక్షించి అవగాహన కల్పించు కున్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా చేపట్టిన ఓఎన్జిసి యొక్క ఆయిల్ & గ్యాస్ కార్యక లాపాలకు సంబం ధించిన వివిధ అంశాలను ఆసక్తి గా విని ఆకలింపు చేసు కున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అసెట్ మేనేజ ర్, శాంతాను దాస్ చమురు గ్యాస్ ఉత్పత్తి యొక్క ప్రస్తుత స్థితి, కేజీ- పీజీ బేసిన్‌లో ఓఎన్జిసి యొక్క విస్తరణ ప్రణాళికలు విశదీకరించి, జిల్లా పరిపాలన యంత్రాంగం నుండి అవస రమైన



మద్దతును ఇవ్వాలని జిల్లా కలెక్టర్ వారిని కోరారు. జిల్లాలో ఓఎన్జిసి సంస్థ అవ లంబించిన ఆరోగ్యం, భద్రత పర్యా వరణ పద్ధతులు, ఉత్పత్తి ప్రొఫైల్, కార్యాచరణ సామర్థ్యం, ఆర్థిక, రంగంలో ఇబ్బందులు, సమాజానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా కల్పిస్తున్న ప్రయోజనాలు జిల్లాలో కార్యకలాపాలు సజావుగా సాగడానికి సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఒఎన్‌జిసి అను సరిస్తున్న భద్రతా ప్రమా ణాలను అడిగి తెలుసు కున్నారు మరియు సురక్షి తమైన వాతావరణం కోసం ఒఎన్‌జిసి తీసుకుంటున్న జాగ్రత్తలపై ప్రజలకు అవ గాహన కల్పించాల్సిన అవసరం గురించి కలెక్టర్ నొక్కి చెప్పారు. సాధా రణ బోరు బావుల నుంచి నిస్సా రమైన గ్యాస్ బయటకు రావడంపై కలెక్టర్ అడిగిన ప్రశ్నకు, రాజోలు మండలంలో ప్రత్యే కించి ఓఎన్‌జీసీ ఇలాంటి సందర్భాల్లో ఎల్లప్పుడూ అప్రమ త్తంగా వ్యవహరిస్తుందని ఓఎన్జిసి అధి కారులు నివేదించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో ఓఎన్జిసి రాజమండ్రి నష్టాలను చవి చూసిందని మరియు ప్రజలతో సరైన సంభాషణతో భూసేకరణ, పైపులైన్లు వేయడం తదితర వసతులు కల్పనలో జిల్లా పరిపాలన జోక్యంతో ఓఎన్జిసి యొక్క సామర్థ్యాన్ని పెంపొందిం చడానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ వారిని కోరారు.

## ఘనంగా మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆలమూరు మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం అట్టహాసంగా జరిగాయి. వైఎస్ఆర్సీపీ శ్రేణులు, అభిమానులు ఆయా గ్రామాల్లోని వాడ వాడలా నిర్వహించిన మాజీ ముఖ్య మంత్రి జగన్ జన్మదిన వేడుకల్లో అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని పండుగ వాతావరణంలో సంబరాలు జరుపుకున్నారు. ఆలమూరులోని బస్టాండ్ సెంటర్ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమానికి సర్పంచ్ నేలపూడి లావణ్య అధ్యక్షత వహించగా ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి హాజరైన వైఎస్ఆర్సీపీ నేతలు నెక్కంటి వెంకట్రాయుడు, నామాల శ్రీనివాస్, చల్లా వెంకట సుబ్రహ్మణ్యం, గుణ్ణం రాంబాబు, రావాడ సత్తిబాబు, మోటిపల్లి వెంకన్న, నాయుడు ప్రసాద్ తదితరులు పాల్గొని మాజీ సీఎం జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం కేక్ ను కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య ఒకరికొకరు తినిపించుకున్నారు. అలాగే స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పలు చోట్ల పార్టీ శ్రేణులు సేవా సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. వైఎస్ఆర్సీపీ నాయకులు పెంటపాటి వెంకట్రావు, నెక్కంటి ప్రకాష్, బోయిడి కుమారి, వనుం జార్జి బాబు, మేరీ, పిల్లి ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

### క్యాస్ట్రాల్ ఇంజన్ ఆయిల్ వాడకంపై

## ట్రాక్టర్ యజమానులకు అవగాహన సదస్సు



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, యంత్రాల్లో మార్పులు, వాటిలో వాడే ఆయిల్స్ యొక్క పని తనంతో పాటు పనిచేసే గంటల పెంపుదలనేది నేటి ఆధునిక సాంకేతిక సాధించిన ప్రగతి. కానీ నేటికీ మారుమూల పల్లెలో ఉండే ట్రాక్టర్ యజమానిలు, ట్రాక్టర్ నిర్వహణలో ఉపయోగించే ఆయిలు ఇంకా పాతకాలంనాటి పద్ధతులను అవలంబించడం వల్ల నష్టపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి, దానిని దృష్టిలో పెట్టుకొని క్యాస్ట్రాల్ ఇంజన్ ఆయిల్ కు చెందిన ప్రతినిధుల బృందం చింతూరులో శనివారం ట్రాక్టర్ యజమానులకు ఇంజన్ ఆయిల్ వాడకంపై అవగాహన సదస్సును నిర్వహించింది. ఆధునిక సాంకేతిక విధానం ప్రకారం గతంలో 350 గంటలకు ఇంజన్ ఆయిల్ మార్చాల్సిన రోజుల నుండి నేడు 1000 గంటలకు ఇంజన్ ఆయిల్ మార్చే పరిస్థితికి ఇంజన్ ఆయిల్ కంపెనీలు ఆయిల్ ఉత్పాదనను అభివృద్ధి చేసినట్టు వారు పేర్కొన్నారు. అందులో భాగంగానే క్యాస్ట్రాల్ ఇంజన్ ఆయిల్ వాడకం 1000 గంటల వరకు ఇంజన్ ఆయిల్ మార్చే పని లేకుండా రైతులకు లాభదాయంగా ఉంటుందని వారు ఈ సందర్భంగా రైతులకు వివిధ రకాల ఆయిల్ల వాడకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో క్యాస్ట్రాల్ ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ మార్కెటింగ్ మేనేజర్ హరిప్రియ, టీం లీడర్ సతీష్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు

### ఐటీడీఏ కార్యాలయంలో

## ట్రైకార్ ఛైర్మన్ సమీక్షా సమావేశం



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతా రామరాజు జిల్లా చింతూరు ఐటీడీఏ కార్యాలయంలో శనివారం రాష్ట్ర ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు గిరిజన కార్పొరేషన్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకార్ డైరెక్టర్‌లు కృష్ణారావు, లావణ్య, అనురాధలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ అధికారులు గిరిజన కార్పొరేషన్ నుండి అమలు అయ్యే పథకాలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు అలాగే ఐటీడీఏ చింతూరు నుండి అమలు అవుతున్న వివిధ పథకాల గురుంచి అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసి వివరించారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com